**రుణ ఒప్పందం**

ఈ రుణ ఒప్పందం (''ఒప్పందం'') ---------లో---------న----------20---------లో జరిగింది.

**వీళ్ళ మధ్య**

ఈ ఒప్పందానికి జతచేసిన రుణ సారాంశ షెడ్యూలులో మరింత వివరంగా వివరించబడిన రుణగ్రహీతల వివరాలు, అవసరమైన సందర్భంలో, ఇక్కడ ఇవ్వబడిన సహ-రుణగ్రహీతల పేర్లు మరియు ఈ తరువాత ఉమ్మడిగా (ఒకరి కంటే ఎక్కువ మంది రుణగ్రహీతలు ఉన్న చోట ''రుణగ్రహీతలు''గా ప్రస్తావించడం జరిగింది, (ఈ వ్యక్తీకరణ, దీని సందర్భం లేదా అర్థానికి ప్రతికూలమైతే తప్ప, ఇక్కడ రుణగ్రహీత అంటే వ్యక్తి, అతని/ఆమె వారసులు, ఎగ్జిక్యూటర్‌లు మరియు అడ్మినిస్ట్రేటర్‌లు; రుణగ్రహీతలది ఏకైక ఆస్తి సంస్థగా ఉంటే, ఏకైక యజమానిగా పేరు కనిపించిన వ్యక్తిలో అతని వారసులు, ఎగ్జిక్యూటర్‌లు మరియు అడ్మినిస్ట్రేటర్‌లు మరియు చట్టబద్ధ ప్రతినిధులు మరియు అనుమతించిన నియుక్తులు ఉంటారు; రుణగ్రహీతలది భాగస్వామ్య సంస్థగా ఉన్న చోట, భాగస్వాములు లేదా సదరు భాగస్వామ్య సంస్థలో తాత్కాలికంగా భాగస్వాములుగా ఉన్న భాగస్వాములు, వాళ్ళలో జీవించివున్న వ్యక్తి మరియు భాగస్వాముల యొక్క వారసులు, ఎగ్జిక్యూటర్‌లు మరియు అడ్మినిస్ట్రేటర్‌లు; రుణగ్రహీతలు హిందూ అవిభక్త కుటుంబంగా ఉన్న చోట, సదరు హిందూ అవిభక్త కుటుంబంలో అప్పుడు ఉన్న సభ్యులు మరియు వాళ్ళ యొక్క వారసులు, ఎగ్జిక్యూటర్‌లు మరియు అడ్మినిస్ట్రేటర్‌లు మరియు నియుక్తులు ఉంటారు; రుణగ్రహీతలు కంపెనీగా ఉన్న చోట, దాని వారసులు మరియు నియుక్తులు, రుణగ్రహీతలు నమోదుకాని బాడీగా ఉన్న చోట, ఇలాంటి బాడీలోని సభ్యుందరూ మరియు వాళ్ళ యొక్క సంబంధిత వారసులు, రుణగ్రహీతలు సొసైటీగా ఉన్న చోట గవర్నింగ్ బాడీ మరియు గవర్నింగ్ బాడీ సభ్యుల యొక్క సంబంధిత వారసులు మరియు కొత్తగా ఎన్నికకాబడిన ఎవరైనా సభ్యులు, నియక్తులు లేదా కోఆప్ట్ చేసుకోబడినవారు ఉంటారు; రుణగ్రహీతలు ట్రస్టుగా ఉన్న చోట ట్రస్టీలు మరియు ట్రస్టు యొక్క వారసులు మరియు రుణగ్రహీతలు పరిమిత లయబిలిటి భాగస్వామ్యంగా ఉన్న చోట, సదరు పరిమిత లయబిలిటి భాగస్వామ్యం యొక్క అప్పటిభాగస్వాములు మరియు భాగస్వాముల యొక్క వారసులు, ఎగ్జిక్యూటర్‌లు మరియు అడ్మినిస్ట్రేటర్‌లు మరియు సంస్థ యొక్క వారసులు మరియు నియుక్తులు) **ఒక భాగం**

**మరియు**

**ఫుల్లెర్టాన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్**, కంపెనీల చట్టం 1956 కింద రిజిస్టరు చేయబడిన ఈ కంపెనీ యొక్క రిజిస్టర్డు కార్యాలయం మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, పాత నం. 307, కొత్త నం. 165, పూలమల్లె హై రోడ్డు, మదురవోయల్, చెన్నై-600095, తమిళనాడు చిరునామాలో ఉంది మరియు బ్రాంచి కార్యాలయం **వేరొక భాగమైన** రుణ సారాంశ షెడ్యూలులో పేర్కొన స్థలంలో ఉంది ఇకపై ''ఎఫ్ఐసిసిఎల్''గా పిలవబడుతుంది (సందర్భానికి విరుద్ధంగా ఉంటే తప్ప, దీని వారసులను మరియు నియుక్తులను చేర్చినట్లుగా భావించాలి).

ఇక్కడ:

1) ఆస్తి కొనుగోలు/నిర్మాణం/ఇంప్రూమెంట్ కోసం మరియు మరింత ప్రత్యేకంగా రుణ సారాంశ షెడ్యూలులో పొందుపరిచిన ఉద్దేశం కోసం తమకు రుణ సదుపాయం కల్పించవలసిందిగా రుణగ్రహీతలు ఎఫ్ఐసిసిఎల్‌ని కోరారు.

2) రుణగ్రహీతలు ఇచ్చిన రిప్రజెంటేషన్ మరియు సమాచారం ఆధారంగా, ఇక్కడ ఉన్న నియమ నిబంధనలకు లోబడి వాళ్ళకు రుణం ఇవ్వడానికి ఎఫ్ఐసిసిఎల్ అంగీకరించింది.

| | | |
|---|---|---|
| | | ఎఫ్ఐసిసిఎల్ తరపున |
| రుణగ్రహీత | సహ-రుణగ్రహీత | అధీకృత సంతకందారు |

**ఇప్పుడు ఈ ఒప్పందానికి సాక్షి ఉన్నారు మరియు ఈ కింది విధంగా అంగీకరించారు మరియు ప్రకటిస్తున్నారు:**

**ఆర్టికల్ 1**

**నిర్వచనాలు**

**''ఒప్పందం''** అంటే ఈ రుణ ఒప్పందం, ఇక్కడ జతచేసిన రుణ సారాంశం షెడ్యూళ్ళు మరియు ఏవైనా అనుబంధ షెడ్యూళ్ళు, పునర్‌చెల్లింపు షెడ్యూళ్ళు, ఈ ఒప్పందం మరియు ఏదైనా అనుబంధంలో భాగంగా ఏర్పాటుచేసిన ఇప్పుడు లేదా తరువాత జతచేసే అనుబంధం, ఈ ఒప్పందానికి ఇప్పుడు జతచేసిన లేదా తరువాత ఎప్పటికప్పుడు జతచేసే ఎగ్జిబిట్స్ లేదా ఇతర అనుబంధం.

**''దరఖాస్తు''** అంటే ఆస్తి స్వాధీనం/నిర్మాణం కోసం ఎఫ్‌ఐసిసిఎల్ నుంచి రుణ సదుపాయం పొందే ఉద్దేశంతో రుణగ్రహీతలు సమర్పించిన సపోర్టింగ్ డాక్యుమెంట్లతో పాటు చేసిన రుణ దరఖాస్తు అని అర్థం.

**''నిర్మాణం లేదా ఇంప్రూమెంట్''** అంటే ఆస్తి నిర్మాణం, మార్పులుచేర్పులు, నవీకరణ, నిర్వహణ లేదా మెరుగుపరిచేందుకు తీసుకున్న చర్య, నిర్వహణ మరియు యుటిలిటి.

**వడ్డీ ఆలస్యంగా చెల్లించడం** అంటే సమాన నెలవారీ వాయిదా (ఇఎంఐ) లేదా పిఇఎంఐఐ గడువు తేదీకి మించి జాప్యమైన చెల్లింపుకు మదింపుజేయబడిన చార్జీలు అని అర్థం.

**''ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీసులు'' (''డెబిట్ క్లియరింగ్''))** ఇకపై ''ఇసిఎస్''గా ప్రస్తావించబడుతుంది. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా నోటిఫై చేసిన డెబిట్ క్లియరింగ్ సర్వీసులు అని దీని అర్థం, దీనిలో పాల్గొనడం రుణాల సారాంశం షెడ్యూలులో మరింత వివరంగా పొందుపరిచిన విధంగా వాయిదాల చెల్లింపును సుసాధ్యం చేసేందుకు రుణగ్రహీతలు రాతపూర్వకంగా సమ్మతించడం.

**''ఈక్వేటెడ్ మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్స్'' (''ఇఎంఐ'')** అంటే ప్రతి నెలా ఎఫ్‌ఐసిసిఎల్‌కి రుణగ్రహీతలు చెల్లించవలసిన మొత్తం అని అర్థం. రుణ సారాంశ షెడ్యూలులో పేర్కొన్నట్లుగా అసలు మరియు వడ్డీ దీనిలో ఉంటాయి.

**''సదుపాయం''** అంటే రుణగ్రహీతలకు ఇవ్వబడే రుణ సదుపాయమని అర్థం. ఇది ఇప్పుడున్న రుణం పెంపు రూపంలో లేదా రుణగ్రహీతల యొక్క ఇప్పుడున్న రుణాన్ని హెచ్చింపుతో లేదా వ్యక్తిగత రుణంతో లేదా వ్యాపారం/ప్రొఫెషన్ కోసం రుణం కొనడం రూపంలో ఉంటుంది.

**''ఫ్లోటింగ్ వడ్డీ రేటు''** (''ఎఫ్ఐఆర్'') అంటే తన రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేటుగా ఎప్పటికప్పుడు ఎఫ్‌ఐసిసిఎల్ ప్రకటించిన, మరియు ఈ ఒప్పందానికి అనుగుణంగా రుణగ్రహీతల రుణంపై ఎఫ్‌ఐసిసిఎల్ నిర్ణయించినట్లుగా, స్ప్రెడ్‌తో ఎఫ్‌ఐసిసిఎల్ వినియోగించిన వడ్డీ రేటు అని అర్థం.

**''ఎఫ్ఐఆర్ అప్లికేషన్ డేట్''** అంటే ఈ ఒప్పందానికి అనుగుణంగా రుణగ్రహీతల రుణంపై ఎఫ్ఐఆర్‌ని ఎఫ్‌ఐసిసిఎల్ వినియోగించిన తేదీ అని అర్థం.

''వడ్డీ'' అంటే ఫిక్స్‌డ్ వడ్డీ రేటు లేదా ఫ్లోటింగ్ వడ్డీ రేటు (''ఎఫ్ఐఆర్'') అని అర్థం, ఏదైతే అది.

**''రుణం''** అంటే రుణ సారాంశ షెడ్యూలులో తెలియజేసిన రుణం మరియుఅసలు మొత్తం అని అర్థం, దీన్ని రుణగ్రహీతలకు ఎఫ్‌ఐసిసిఎల్ అందించవచ్చు, అవసరమైన సందర్భంలో, అసలు, వడ్డీ మరియు రుణగ్రహీతలు చెల్లించవలసిన ఏదైనా మొత్తంతో సహా అవుట్‌స్టాండింగ్ దీనిలో ఉంటాయి.

**''ప్రీ ఈక్వేటెడ్ మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్ ఇంటరెస్ట్'' (''పిఇఎంఐఐ'')** అంటే రుణం తేదీ/సంబంధిత రుణ వితరణ తేదీ నుంచి ఇఎంఐ ప్రారంభమయ్యే తేదీ వరకు రుణంపై రుణ సారాంశ షెడ్యూలులో సూచించిన వడ్డీ రేటుకు రుణగ్రహీతలు చెల్లించవలసిన వడ్డీ అని అర్థం.

**''ఆస్తి''** అంటే ఈ ఒప్పందం కింద ఎఫ్‌ఐసిసిఎల్ ఫైనాన్స్‌తోస్వాధీనం/నిర్మాణం/ఇంప్రూమెంట్ చేసుకున్న, రుణ సారాంశ షెడ్యూలులో వివరించిన స్థిరాస్తి అని అర్థం.

**''పునర్‌చెల్లింపు''** అంటే రుణం అసలు మొత్తాన్ని తిరిగిచెల్లించడం మరియు వడ్డీని మరియు ఒప్పందం కోసం ఇవ్వబడినట్లుగా, రుణ అకౌంట్ కింద ఇతర అవుట్‌స్టాండింగ్ మొత్తాన్ని చెల్లించడమని అర్థం.

**''రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేటు'' లేదా ''ఆర్‌పిఎల్ఆర్''** అంటే తన రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేటుగా ఎప్పటికప్పుడు ఎఫ్‌ఐసిసిఎల్ ప్రకటించిన వడ్డీ రేటు అని అర్థం.

**''మంజూరు లేఖ''** అంటే షెడ్యూలులో పేర్కొన్న తేదీన, రుణం మంజూరు కోసం రుణగ్రహీతలకు ఎఫ్‌ఐసిసిఎల్ రాసిన లేఖలు అని అర్థం.

**''షెడ్యూలు''** అంటే 'రుణ సారాంశ షెడ్యూలు', రుణానికి సంబంధించి ఈ ఒప్పందానికి ఇప్పుడు జతచేసిన లేదా తరువాత జతచేసే రీపేమెంట్ షెడ్యూలు లేదా ఇతర షెడ్యూళ్ళు అని అర్థం, ఇవి ఒప్పందంలో అంతర్గత భాగంగా ఉంటాయి.

**''స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్'' (''ఎస్ఐ'')** అంటే ఇక్కడ రుణ సారాంశ షెడ్యూలులో మరింత వివరంగా పొందుపరిచినట్లుగా రుణం పునర్‌చెల్లింపు కోసం ఎఫ్‌ఐసిసిఎల్‌కి చెల్లించేందుకు ఇఎంఐలకి సమాన మొత్తానికి బ్యాంకులో రుణగ్రహీతలు నిర్వహించే అకౌంట్‌కి డెబిట్ చేయవలసిందిగా రుణగ్రహీతలు తన బ్యాంకుకు జారీచేసిన రాతపూర్వక సూచనలు అని అర్థం.

క్లాజ్ శీర్షికలు సులభ రిఫరెన్స్ కోసం మాత్రమే మరియు ఈ ఒప్పందం యొక్క నిర్మాణాన్ని ప్రభావితం చేయవు.ఈ ఒప్పందంలో సింగులర్‌లో ప్లూరల్ మరియు ప్లూరల్‌లో సింగులర్, ఒక లింగభేదాన్ని ఇంపోర్టుచేసుకునే మాటల్లో ఇతరవన్నీ ఉంటాయి. చట్టబద్ధ ప్రొవిజన్‌కి ఈ ఒప్పందంలోని రిఫరెన్స్ ఏదైనా చటబద్ధ మార్పులుచేర్పులకు లేదా దానికి మళ్ళీ చేసిన సవరణకు రిఫరెన్స్ ఉంటాయి.

**ఆర్టికల్ 2**

**రుణ మొత్తం మరియు వడ్డీ**

**2.1 రుణ మొత్తం:**

రుణగ్రహీతల అభ్యర్థన మేరకు, ఇక్కడ పొందుపరిచిన నియమ నిబంధనలకు మరియు ఒడంబడికలకు లోబడి వాటి ఆధారంగా రుణ సారాంశ షెడ్యూలులో పొందుపరిచిన మొత్తానికి మించని రుణాన్ని రుణగ్రహీతలకు అప్పుగా ఇవ్వడానికి ఎఫ్‌ఐసిసిఎల్ అంగీకరించింది మరియు రుణగ్రహీతలు కూడా ఎఫ్‌ఐసిసిఎల్ నుంచి అప్పు తీసుకోవడానికి అంగీకరించారు.

**2.2 వడ్డీ:**

(a) రుణ సారాంశ షెడ్యూలులో తెలియజేసిన రేటుకు (వర్తించే వడ్డీ పన్ను కాకుండా) రుణం అసలు మరియు అవుట్‌స్టాండింగ్‌పై వడ్డీని రుణగ్రహీతలు చెల్లించాలి. సంవత్సరంలో మూడు వందల అరవై అయిదు రోజుల (365) ప్రాతిపదికన వడ్డీ మరియు ఇతర చార్జీలు లెక్కకట్టబడతాయి. అవుట్‌స్టాండింగ్ అసలు బ్యాలెన్స్‌పై నెలవారీ రెస్ట్‌లతో వాస్తవ రోజువారి అవుట్‌స్టాండింగ్ బ్యాలెన్స్ ప్రాతిపదికన రుణంపై వడ్డీ లెక్కకట్టబడుతుంది. చెక్కు రవాణాకు, కలెక్షన్‌కి, రుణగ్రహీతలు లేదా వాళ్ళ బ్యాంకు నగదులోకి మార్చుకోవడానికి పట్టిన సమయంతో నిమిత్తం లేకుండా రుణవితరణ/రుణం చెక్కు జారీ చేసిన తేదీ నుంచి రుణంపై వడ్డీ ప్రాప్తించడం మొదలవుతుంది.

(b) ఫిక్స్‌డ్ వడ్డీ రేటు: ఒకవేళ రుణగ్రహీతలు ఫిక్స్‌డ్ వడ్డీ రేటు ఎంచుకుంటే, ఈ రుణ ఒప్పందం కుదుర్చుకున్న తేదీ నాడు రుణానికి వర్తించే వడ్డీ రేటు రుణ సారాంశ షెడ్యూలులో పేర్కొనబడింది. రుణ ఆరంభంలో వడ్డీ రేటు ఫిక్స్‌డ్‌గా ఉన్నప్పటికీ, మనీ మార్కెట్ పరిస్థితుల్లో చోటుచేసుకునే అసాధారణ మరియు అరుదైన మార్పులు కింద ఎఫ్‌ఐసిసిఎల్ విశేషాధికారం మేరకు ఇది పైకి లేదా కిందకు మార్పుకు/సవరణకు లోబడి ఉంటుంది.

(c) ఫ్లోటింగ్ వడ్డీ రేటు (''ఎఫ్ఐఆర్''): రుణగ్రహీతలు ఎఫ్ఐఆర్‌ని ఎంచుకుంటే, రుణానికి వర్తించే వడ్డీ రేటు ఎఫ్‌ఐసిసిఎల్ యొక్క రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేటుకు (ఆర్‌పిఎల్ఆర్) ముడిపడివుంటుంది. వడ్డీ రేటు ఎప్పటికప్పుడు మార్పుకు లోబడి ఉంది మరియు ఎఫ్‌ఐసిసిఎల్ ఆర్‌పిఎల్ఆర్‌లో ఏదైనా మార్పు ఉంటే, రుణంపై వడ్డీ రేటు మారుతుంది. ఆర్‌పిఎల్ఆర్‌లో మార్పు ఉంటే, ఈ ఒప్పందం నిబంధనల్లో ఎఫ్‌ఐసిసిఎల్ మార్పులు చేసినట్లుగా, అంత వరకు, మొదటి వితరణ తేదీ నుంచి ప్రతి మూడు నెలలకు రుణంపై వడ్డీ రేటు సవరించబడుతుంది. ఈ రుణ ఒప్పందం కుదుర్చుకున్న తేదీన రుణానికి వర్తించే ఎఫ్ఐఆర్ రుణ సారాంశ షెడ్యూలులో పేర్కొనబడింది. రుణం వ్యవధిలో స్ప్రెడ్ నిలకడగా/మార్పులేకుండా ఉంటుంది.

| | | |
|---|---|---|
| | | ఎఫ్‌ఐసిసిఎల్ తరఫున |
| రుణగ్రహీత | సహ- రుణగ్రహీత | అధీకృత సంతకందారు |

(d) (డి) ఎఫ్ఐఆర్‌ని కనుక ఎఫ్ఐసిసిఎల్ మార్చితే ఎఫ్ఐసిసిఎల్ మాత్రమే రుణగ్రమీతలకు ఎఫ్ఐఆర్‌ని తెలియజేస్తుంది మరియు ఎఫ్ఐసిసిఎల్ ఇలా ప్రకటించిన వడ్డీ రేటుకురుణ గ్రహీతలు కట్టుబడాలి.

(e) (డి) రుణంపై ఎప్పటికప్పుడు వర్తించినట్లుగా వడ్డీ పన్ను మరియు ఇతర చార్జీలను రుణగ్రహీతలు చెల్లించాలి. ఎఫ్ఐసిసిఎల్ డిమాండు చేసినప్పుడు వాళ్ళు ఈ మొత్తాన్ని ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించాలి లేదా రీయింబర్స్ చేయాలి. ఇందులో భారతదేశంలో లేదా విదేశాల్లోని ప్రభుత్వానికి లేదా ఏదైనా రెగ్యులేటరి ఏజెన్సీకి ఎఫ్ఐసిసిఎల్ చెల్లించిన వడ్డీ, పన్ను లేదా ఇతర చార్జీలు (వీటిల్లో పిఇఎంఐతో సహా ఇతర చార్జీలు) ఉంటాయి.

(f) (ఎఫ్) ఎఫ్ఐసిసిఎల్ యొక్క ఇతర హక్కులకు భంగం కలగకుండా, పైన తెలియజేసినట్లుగా రుణగ్రహీతలు చెల్లించవలసిన వడ్డీ మరియు ఇతర చార్జీలు వాళ్ళ రుణ అకౌంట్‌కి గడువు సమయంతో నిమిత్తం లేకుండా మరియు తగిన సమయంలో విధించబడతాయి/డెబిట్ చేయబడతాయి మరియు చెల్లించవలసిన రుణ మొత్తంలో భాగంగా పరిగణించాలి.

## 2.3 రుణ వితరణ:

(a) ఈ తరువాత ఇవ్వబడిన షరతులన్నిటిసారం రుణగ్రహీతల పనితీరుకు లోబడి, రుణం ఒకేసారి లేదా అనుకూలమైన దఫాలుగా లేదా అవసరాన్ని బట్టి లేదా నిర్మాణ పురోగతిని బట్టి ఎప్పటికప్పుడు ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయించిన ఇతర విధానంలో దఫదఫాలుగా రుణవితరణ చేయవచ్చు. ఈ విషయంలో ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయం అంతిమం, నిశ్చయాత్మకం మరియు దీనికి రుణగ్రహీతలు కట్టుబడివుండాలి. ఈ ఒప్పందంలోని నియమ నిబంధనలు రుణవితరణ చేయబడిన ప్రతి దఫాను కవర్ చేస్తాయి. ఎఫ్ఐసిసిఎల్‌కి ఇలా అవసరమైతే, ప్రతి రుణవితరణ అందిన విషయాన్ని ఎఫ్ఐసిసిఎల్ కోరిన రూపంలో రుణగ్రహీతలు ధృవీకరించాలి.

(b) స్థిరాస్తి కనుక నిర్మాణంలో ఉంటే, రుణవితరణ నేరుగా బిల్డర్‌కి లేదా స్థిరాస్తి డెవలపర్‌కి చేయబడుతుంది మరియు స్థిరాస్తి కనుక నిర్మాణం పూర్తయి సిద్ధంగా ఉంటే, ఎఫ్ఐసిసిఎల్ సముచితమని ఎరిగణించిన నియమ నిబంధనలపై వెండర్‌కి నేరుగా రుణవితరణ చేయబడుతుంది. ఆస్తి కనుక స్వయం నిర్మాణంలో ఉంటే, రుణవితరణ నేరుగా రుణగ్రహీతలకు చేయబడుతుంది. ఇలాంటి రుణవితరణను రుణగ్రహీతలకు ఎఫ్ఐసిసిఎల్ చేసినట్లుగా భావించాలి. చెక్కు లేదా పేమెంట్ అడ్వయిస్ తేదీన రుణగ్రహీతలకు రుణవితరణ చేసినట్లుగా భావించాలి మరియు రుణగ్రహీతలు లేదా వాళ్ళ తరపున ఎవరికైనా రుణవితరణ చేసిన తేదీతో నిమిత్తం లేకుండా రుణవితరణను చేసివుండాలి. ప్రీ మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్ వడ్డీ, అడ్వాన్స్ వాయిదా, డాక్యుమెంటేషన్ చార్జీలు, రుణ ప్రాసెసింగ్ చార్జీలు, బీమాకు ప్రీమియం కింద ప్రారంభ చెల్లింపులు పోను నికర మొత్తం రుణగ్రహీతలకు వితరణ చేయబడుతుంది. (వర్తిస్తే, ఎఫ్ఐసిసిఎల్‌కి అవసరమైతే, రుణగ్రహీతలు ప్రతి రుణవితరణను ఎఫ్ఐసిసిఎల్‌కి అవసరమైన రూపంలో ధృవీకరించాలి.

ఇక్కడ ఇవ్వబడిన దేనితోనూ నిమిత్తం లేకుండా, రుణ సారాంశ షెడ్యూలులో ఇతరత్రా తెలియజేయకపోతే, ఈ ఒప్పందంలోని తేదీ నుంచి 30 రోజుల లోపు రుణగ్రహీతలు రుణాన్ని పొందాలి, ఇలా పొందడంలో విఫలమైతే, రుణగ్రహీతలకు రుణాన్ని మంజూరు/వితరణ చేయవలసిన బాధ్యత ఎఫ్ఐసిసిఎల్‌కి లేదు.

(c) బ్యాలెన్స్ బదిలీ సదుపాయం కల్పించవలసిందిగా రుణగ్రహీతలు ఎఫ్ఐసిసిఎల్‌ని కోరితే, ఇప్పుడున్న రుణాల పునర్‌చెల్లింపు కింద రుణగ్రహీతల యొక్క ప్రస్తుత రుణదాత పేరుతో రుణ మొత్తం వితరణ చేయబడుతుంది. రుణాన్ని కనుక ఏదైనా ఆస్తి స్వాధీనం/నిర్మాణం కోసం ఉపయోగించుకుంటే, ఏదైనా ఆస్తి స్వాధీనం/నిర్మాణం ఉద్దేశం కోసం రుణం తీసుకుంటే, ఆస్తిని ఇలా స్వాధీనంచేసుకోవడానికి/నిర్మాణానికి తమ వంతు వాటాగా రుణగ్రహీతలు సంపూర్ణంగా చెల్లించిన తరువాత మాత్రమే బిల్డర్/డెవలపర్/వెండర్‌కి చెల్లించబడుతుంది, ఇలాంటి చెల్లింపుల ధృవీకరణను ఎఫ్ఐసిసిఎల్‌కి సమర్పించాలి.

## 2.4 రుణ వ్యవధి:

రుణ వ్యవధిని దీనికి జతచేసిన రుణ సారాంశ షెడ్యూలులో పొందుపరిచినట్లుగా ఉంటుంది.

## 2.5 రుణవితరణలకు టెర్మినల్ తేదీలు:

దీనిలో ఉన్న దేనితోనూ నిమిత్తం లేకుండా, ఎఫ్ఐసిసిఎల్ రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వడం ద్వారా రుణం కింద రుణవితరణల కోసం రుణగ్రహీతలకు గల హక్కును నోటీసు ద్వారా ఎఫ్ఐసిసిఎల్ రద్దుచేయవచ్చు, ఇలాంటి వితరణ కోసం అభ్యర్థనను రుణ మంజూరు లేఖలో పొందుపరిచిన తేదీ లోపు లేదా ఎఫ్ఐసిసిఎల్ రాతపూర్వకంగా అంగీకరించిన విధంగా పొడిగించిన తేదీ లోపు చేసివుండకపోతే.

# ఆర్టికల్ 3
# రీపేమెంట్/ప్రీపేమెంట్

## 3.1 రీపేమెంట్:

(a) గడువు ముగింపు ప్రకారం రుణం తిరిగిచెల్లించవలసిన పూర్తి బాధ్యత రుణగ్రహీతలపై ఉంది. రుణ సారాంశ షెడ్యూలులో మరియు/లేదా ఇప్పుడు జతచేసిన రీపేమెంట్ షెడ్యూలులో అంగీకరించిన పునరుచెల్లింపు షెడ్యూలు ప్రకారం వడ్డీతో పాటు రుణాన్ని తిరిగిచెల్లిస్తామని రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు మరియు వాగ్దానం చేస్తున్నారు, అయితే, ఏ కారణంతోనైనా ఏదైనా కిస్తీ వితరణను జాప్యంచేస్తే లేదా ప్రీపోన్‌మెంట్ చేస్తే, ఇఎంఐ ప్రారంభ తేదీ, కిస్తీలన్నిటి రుణ వితరణ జరిగిన నెల తరువాతి క్యాలెండర్ నెలలో 4వ రోజున ఉంటుంది. వడ్డీని మళ్ళీ లెక్కకట్టేందుకు ఎఫ్ఐసిసిఎల్‌కి గల హక్కుకు భంగం కలగని విధంగా (ఒకవేళ వడ్డీ రేటులో మార్పు ఉంటే) రీపేమెంట్ షెడ్యూలు ఉంటుంది మరియు ఇలాంటప్పుడు ఇఎంఐని మళ్ళీ లెక్కకట్టేందుకు మరియు ఇలాంటి అదనపు వడ్డీ రుణగ్రహీతల యొక్క అవుట్‌స్టాండింగ్ రుణ మొత్తం చార్జి చేయబడుతుంది.

ఇఎంఐ ప్రారంభమయ్యేంత వరకు వర్తించినట్లుగా పిఇఎంఐ యొక్క నెలవారి చెల్లింపును ప్రతినెలా రుణగ్రహీతలు తప్పకుండా చెల్లించాలి మరియు పిఇఎంఐ యొక్క ఇలాంటి ప్రతి ఒక్క నెలవారీ చెల్లింపు రుణ సారాంశం షెడ్యూలులో తెలియజేసిన వడ్డీ రేటులో ఉంటుంది.

అయితే, క్యాలెండర్ నెలలో 10వ రోజు తరువాత రుణం మంజూరు చేయబడి తదుపరి ఇఎంఐ గడువు రాబోవు నెలలో వస్తే, అప్పుడు అవుట్‌స్టాండింగ్ ఉన్న అసలు రుణ మొత్తానికి పిఇఎంఐ (రుణ సారాంశ షెడ్యూలులో తెలియజేసినట్లుగా) మూలధనీకరణ చేయబడుతుంది మరియు అసలు రుణ మొత్తానికి కలపబడుతుంది మరియు దానిలో భాగమవుతుంది. ఉదాహరణకు, జనవరి 20వ తేదీన రూ. 100 రుణం మంజూరు చేయబడితే మరియు రెగ్యులర్ ఇఎంఐ మార్చి 4వ రోజున వస్తే, జనవరి 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీ మధ్య కాలంలో వడ్డీ మొత్తం (రూ. 2 అనుకుందాం) అసలు రుణ మొత్తానికి కలపబడుతుంది తదుపరి వడ్డీ రూ. 100పై కాకుండా రూ. 102 అసలు మొత్తంపై లెక్కకట్టబడుతుంది.

రుణం కనుక వాయిదాల్లో వితరణ చేయబడితే, రుణగ్రహీతల అభ్యర్థన మరియు ఎఫ్ఐసిసిఎల్ అంగీకారం మేరకు, రుణ వ్యవధి సంపూర్ణ వ్యవధి ఆధారంగా ఈ ఒప్పందం కింద వితరణ చేసిన మరియు అవుట్‌స్టాండింగ్ ఉన్న మొత్తాలపై ఇఎంఐని రుణగ్రహీతలు ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించాలి. రుణం యొక్క ప్రతి తదుపరి వితరణ చేసినప్పుడు, రుణ వ్యవధిలో రుణం కింద చెల్లించవలసివున్న పూర్తిమొత్తాల రీపేమెంట్‌ని కవర్ చేసేందుకు ఇఎంఐ పెంచబడుతుంది/మార్పులుచేర్పులు చేయబడుతుంది.

కాకపోతే రుణగ్రహీతల అభ్యర్థన మేరకు, రుణగ్రహీతలకు మరియు ఎఫ్ఐసిసిఎల్‌కి మధ్య ఈ విషయంలో పరస్పరం అంగీకారం కుదిరిన నియమ నిబంధనల ప్రకారం ఎఫ్ఐసిసిఎల్ విశేషాధికారం మేరకు ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయించిన కాలం మేరకు పై రీపేమెంట్ వ్యవధిని పొడిగించవచ్చు, ఫలితంగా పైన తెలియజేసినట్లుగా ఇఎంఐల మొత్తం లేదా సంఖ్యలో సవరణ ఉండొచ్చు. పిఇఎంఐని అసలు రుణ మొత్తానికి మూలధనీకరించడానికి మరియు/లేదా ఇఎంఐల మొత్తం సంఖ్యను సవరించడానికి అభ్యంతరం లేదని రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు.

(b) పైన ఇవ్వబడిన ఆర్టికల్ 3.1 (ఎ) మరియు రీపేమెంట్ షెడ్యూలుతో నిమిత్తం లేకుండా, తన విశేషాధికారం మేరకు ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయించిన విధంగా మరియు ఆ మేరకు రీపేమెంట్ షెడ్యూలును ఏ సమయంలోనైనా లేదా ఎప్పటికప్పుడు సమీక్షించడానికి మరియు రీషెడ్యూలు చేయడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది మరియు ఇలా నిర్ణయించిన తరువాతి నుంచి చెల్లింపులను సవరింపు రీపేమెంట్ షెడ్యూలు ప్రకారం చేయవలసి ఉంటుంది.

(c) రుణ సారాంశ షెడ్యూలులో పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు ఎఫ్ఐసిసిఎల్‌కి ఇలాంటి వాయిదాలను అడ్వాన్స్‌గా చెల్లించవలసి ఉంటుంది. ఒప్పందం అమలు సమయంలో గానీ లేదా ఆ తరువాత ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయించిన సమయంలో గానీ అడ్వాన్స్‌గా చెల్లించాలి (''అడ్వాన్స్ వాయిదా''). అడ్వాన్స్ వాయిదాలను రుణ సారాంశ షెడ్యూలులో పొందుపరిచిన విధానంలో వాయిదాల్లో సర్దుబాటు చేయబడుతుంది. అడ్వాన్స్ వాయిదాలపై వడ్డీ చెల్లించవలసిన బాధ్యత ఎఫ్ఐసిసిఎల్‌కి లేదు.

| | | |
|---|---|---|
| | | ఎఫ్ఐసిసిఎల్ తరఫున |
| రుణగ్రహీత | సహ-రుణగ్రహీత | అధీకృత సంతకందారు |

(d) రుణగ్రహీతలు ఎఫ్ఐఆర్, పొదుపు కోసం ఎంచుకుంటే, ఈ కింద ఉప ఆర్టికల్ (ఎఫ్)లో ఇవ్వబడిన విధంగా మినహా పరిపాలన సౌలభ్యం కోసం, ఎఫ్ఐఆర్‌లో మార్పుతో నిమిత్తం లేకుండా ఇఎంఐ మొత్తం నిరంతరం ఉంచడానికి ఉద్దేశించినది, దీని ఫలితంగా ఇఎంఐల సంఖ్య మారిపోతుంది. ఎఫ్ఐఆర్‌ని సవరించిన ప్రతిసారి రుణగ్రహీతలు చెల్లించవలసిన అదనపు ఇఎంఐల సంఖ్యకు సంబంధించి ఎఫ్ఐసిసిఎల్‌కి సమాచారం ఇవ్వబడదు. అయితే ఎఫ్ఐసిసిఎల్ ఆర్థిక సంవత్సరంలో వర్తించే/వినియోగించిన ఎఫ్ఐఆర్‌కి అనుగుణంగా సమాచారం మరియు గత ఎఫ్ఐఆర్ సవరణలో చెల్లించవలసిన ఇఎంఐల సంఖ్యను ఎఫ్ఐసిసిఎల్ ప్రతి ఏటా రుణగ్రహీతలకు తెలియజేస్తుంది. రుణాన్ని వడ్డీతో సహా పూర్తిగా చెల్లించేంత వరకు రుణగ్రహీతలు ఇఎంఐలను చెల్లించాలి.

(e) ఈ ఒప్పందంలో గల దానికి విరుద్ధంగా ఉన్న దేనితోనూ నిమిత్తం లేకుండా, ప్రస్తుతానికి ఎఫ్ఐఆర్‌కి సంబంధించినంత వరకు, ఇఎంఐ మొత్తాన్ని తగువిధంగా పెంచడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది, ఒకవేళ:

(i) సదరు ఇఎంఐ కనుక ప్రతికూల రీపేమెంట్‌కి దారితీస్తే (అంటే వడ్డీని సంపూర్ణంగా కవర్ చేయడానికి ఇఎంఐ తగినంతగా లేకపోవడం) మరియు/లేదా

(ii) ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయించిన వ్యవధి లోపు రుణాన్ని తిరిగిచెల్లించడానికి ఇఎంఐలోని అసలు మొత్తం తగినంతగా లేకపోతే, ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయించినట్లుగా మరియు రుణగ్రహీతలకు ఎఫ్ఐసిసిఎల్ తెలియజేసిన ఇలా పెంచిన ఇఎంఐ మొత్తాన్ని పెంచిన ఇఎంఐల సంఖ్యలో రుణగ్రహీతలు చెల్లించవలసి ఉంటుంది,

(f) తన స్వీయ నిర్ణయాధికారం మేరకు సరైనదని ఎఫ్ఐసిసిఎల్ భావించిన విధంగా ఎప్పటికప్పుడు ఎఫ్ఐసిసిఎల్ తన రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేటును మార్చవచ్చు.

(g) ఈ కింద ఇవ్వబడిన ఏదైనా మొత్తాన్ని చెల్లించడంలో రుణగ్రహీతలు డిఫాల్ట్ అయితే, చెల్లించవలసివున్న రుణం బ్యాలెన్స్‌ని తిరిగిచెల్లించడంలో లేదా వడ్డీ చెల్లింపు రూపంలో లేదా రుణగ్రహీతల చెల్లించవలసిన మరియు బకాయివున్న మొత్తాన్ని చెల్లించడంలో లేదా ఈ ఒప్పందంలోని ఏదైనా ఇతర షరతును లేదా రుణానికి సంబంధించిన ఏదైనా ఇతర ఇన్‌స్ట్రుమెంట్‌ని ఉల్లంఘిస్తే లేదా డిఫాల్ట్ అయితే, అవుట్‌స్టాండింగ్‌మొత్తాన్ని మరియు దానికి సంబంధించిన వడ్డీ లేదా ఏదైనా ఇతర డిఫాల్ట్ అయిన మొత్తానికి, రుణ సారాంశ షెడ్యూలులో తెలియజేసిన రేటులో నెలవారి రెస్ట్‌లతో లేదా డిఫాల్ట్ తేదీ నుంచి చెల్లింపు తేదీ వరకు ఎప్పటికప్పుడు రాతపూర్వకంగా ఎఫ్ఐసిసిఎల్ తెలియజేసిన రెస్ట్ వ్యవధులపై అదనపు వడ్డీని రుణగ్రహీతలు చెల్లించాలి. ఇలాంటి జాప్యపు చెల్లింపు వడ్డీ రేటు రుణగ్రహీతలపరంగా జరిగిన జాప్యం/డిఫాల్ట్ కారణంగా ఎఫ్ఐసిసిఎల్‌కి కలిగే అవకాశం ఉన్న నష్టం యొక్క న్యాయమైన అంచనా అని రుణగ్రహీతలు స్పష్టంగా అంగీకరిస్తున్నారు. చెల్లింపు ఆలస్య వడ్డీ చెల్లింపు రుణగ్రహీతలు సకాలంలో చెల్లింపులు చేయడం మరియు/లేదా ఇలాంటి డిఫాల్ట్‌కి సంబంధించిన వాటితో సహా లేదా డిఫాల్ట్‌కి సంబంధించిన వాటితో సహా ఎఫ్ఐసిసిఎల్ యొక్క ఇతర హక్కులు వేటికీ భంగం కలగని విధంగా ఉండాలి. పైన ఇవవ్వబడినది అదనమని మరియు రుణగ్రహీతలు డిఫాల్ట్ అయితే ప్రాప్తించే ఇతర హక్కులన్నిటినీ ఎఫ్ఐసిసిఎల్ స్పష్టంగా రిజర్వు చేసుకుందని స్పష్టంగా తెలియజేయడమైనది. ఇంకా, పైన తెలియజేయబడిన వాటికి భంగం కలగకుండా, డిఫాల్ట్ వల్ల ఏదో విధంగా ఎఫ్ఐసిసిఎల్‌కి అయిన లేదా అది చెల్లించిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులన్నిటికి కూడా రుణగ్రహీతలు బాధ్యులవుతారు.

(h) రుణ వితరణ తేదీన లేదా ముందుగా రుణగ్రహీతలు, వాపసు-ఇవ్వబడని వార్షిక సర్వీసు చార్జీలు/ప్రాసెసింగ్ ఫీజు/నిబద్ధత ఫీజును రుణ సారాంశ ఒప్పందంలో పేర్కొన్న రేటులో ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించాలి.

(i) రుణ సారాంశ షెడ్యూలులో తెలియజేసిన విధంగా ఫీజు మరియు చార్జీలను రుణగ్రహీతలు భరించాలి మరియు ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించాలి. వీటిల్లో డాక్యుమెంటేషన్ మరియు ప్రాసెసింగ్ చార్జీలు (వాపసు ఇవ్వబడవు), ప్రీ-ఇన్‌స్టాల్‌మెంట్ వడ్డీ (వర్తిస్తే), మరియు చెక్కు బౌన్సు చార్జీలు, చెక్కు/ఇసిఎస్ స్వాప్ చార్జీలు, చెల్లింపులో జాప్యం వడ్డీ, ప్రీపేమెంట్/ఫోర్‌క్లోజర్ చార్జీలు మరియు ఎప్పటికప్పుడు ఎఫ్ఐసిసిఎల్ యొక్క అంతర్గత విధానాల ప్రకారం వర్తించే ఏదైనా ఫీజు లేదా చార్జీలు, చట్టబద్ధ చార్జీలు లేదా రుణానికి సంబంధించి చెల్లించవలసినవి ఉంటాయి, కానీ వీటికే పరిమితం కాదు. రుణగ్రహీతలకు నోటీసు ఏదీ ఇవ్వకుండానే పై ఫీజు/చార్జీలను సవరించడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది. పై చార్జీలకు అదనంగా, వడ్డీ పన్ను, సర్వీసు ట్యాక్స్, డ్యూటీలు (స్టాంపు డ్యూటీతో సహా) మరియు పన్నులు (ప్రభుత్వం లేదా ఇతర అథారిటి ఎప్పటికప్పుడు విధించినట్లుగా ఏదైనా విశదీకరణ) మరియు (ఎ) రుణం కోసం దరఖాస్తు మరియు మంజూరు మరియు పునర్‌చెల్లింపు; (బి) వడ్డీతో కలిపి రుణం రికవరి మరియు నగదులోకి మార్చుట; (సి) ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రొసీడింగ్స్‌కి సంబంధించిన ఇతర వ్యయం మరియు ఖర్చులను కూడా రుణగ్రహీతలు భరించాలి, ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించాలి మరియు రీయింబర్స్ చేయాలి.

(j) ఎఫ్ఐసిసిఎల్‌కి రుణగ్రహీతలు చెల్లించవలసిన సొమ్ము మొత్తం ఏవైనా పన్నులు లేకుండా మరియు మినహాయింపు లేకుండా ఉండాలి. రుణగ్రహీతలు ఇలాంటి మినహాయింపు చేయవలసి వస్తే, ఇలాంటి సందర్భంలో ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించవలసిన మొత్తాన్ని, ఇలాంటి మినహాయింపు తరువాత, మినహాయింపు చేయవలసిన అవసరం లేనప్పుడు తనకు అందే మొత్తానికి సమానమైన మొత్తాన్ని ఎఫ్ఐసిసిఎల్ అందుకునేలా మరియు అట్టిపెట్టుకునేలా చూసేందుకు అవసరమైన మేరకు పెంచాలి.

(k) కాంట్రాక్టు చట్టం లేదా ఏదైనా ఇతర చట్టం లేదా ఒప్పందంలోని ఏవైనా నియమ నిబంధనలు లేదా ఏవైనా సెక్యూరిటి డాక్యుమెంట్ల లోని నిబంధనలతో నిమిత్తం లేకుండా, ఎఫ్ఐసిసిఎల్ రాతపూర్వకంగా అంగీకరిస్తే తప్ప, చెల్లింపు దేనినైనా ఈ కింది విధంగా చేయడానికి రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు మరియు చెల్లిస్తామని ప్రకటిస్తున్నారు మరియు ధృవీకరిస్తున్నారు:

1. మొదటగా, ఎఫ్ఐసిసిఎల్‌కి బకాయివున్న మరియు చెల్లించవలసిన వ్యయాలు, చార్జీలు, ఖర్చులు మరియు ఇతర డబ్బులు;

2. రెండోది, ఎఫ్ఐసిసిఎల్‌కి బకాయివున్న మరియు చెల్లించవలసిన చెల్లింపు జాప్యం వడ్డీ, బకాయివున్న మరియు చెల్లించవలసిన వడ్డీ మరియు/లేదా ప్రాప్తించిన మరియు ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించవలసిన మొత్తాలు

3. చివరగా, ఎఫ్ఐసిసిఎల్‌కి బకాయివున్న మరియు చెల్లించవలసిన అసలు మొత్తాల యొక్క ఏదైనా ఇఎంఐ/వాయిదా మొత్తాన్ని తిరిగిచెల్లించడం.

(l) ఇక్కడ ఇచ్చిన బాధ్యతల్లో వేటినైనా రుణగ్రహీతలు ఉల్లంఘిస్తే, ఒప్పందంలోని ఆర్టికల్ 8 నిబంధనల ప్రకారం దీన్ని డిఫాల్ట్‌గా పరిగణించడం జరుగుతుంది.

3.2 ఈ కింద ఇవ్వబడిన పద్ధతుల్లో దేని ద్వారా అయినా లేదా రుణ సారాంశం షెడ్యూలులో మరింత వివరంగా పొందుపరిచిన విధంగా రుణగ్రహీతలు రుణాన్ని తిరిగి చెల్లించవచ్చు.

(a) ఎఫ్ఐసిసిఎల్ పేరుతో తీసిన క్రాస్ పోస్టు డేటెడ్ చెక్కులు (''పిడిసి'');

(b) ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సర్వీసులు (ఇసిఎస్) మరియు పిడిసి;

(c) డైరెక్ట్ డెబిట్/స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్

| | | |
|---|---|---|
| | | ఎఫ్ఐసిసిఎల్ తరఫున |
| రుణగ్రహీత | సహ-రుణగ్రహీత | అధీకృత సంతకందారు |

## 3.3 పోస్ట్ డేటెడ్ చెక్కులు/ఇసిఎస్:

(a)రుణ మొత్తాన్ని మరియు దానిపై అయిన వడ్డీని తిరిగిచెల్లించేందుకు ఇసిఎస్/పోస్టు డేటెడ్ చెక్కులు జారీచేయడానికి రుణగ్రహీతలు అంగీకరించిన చోట, ఇలాంటి చెక్కును రుణగ్రహీతలు అప్పటికే అందిన రుణాన్ని తిరిగిచెల్లించేందుకు ఇవ్వబడినట్లుగా భావించబడుతుంది. ఎఫ్ఐఆర్‌లో చోటుచేసుకున్న మార్పు ఫలితంగా, ఇఎంఐల సంఖ్య లేదా రుణ మొత్తం పెరిగినప్పుడు, ఎఫ్ఐసిసిఎల్ డిమాండు చేసినప్పుడు ఇకపై తాజా ఇసిఎస్ మేండేట్/అదనపు పోస్టు-డేటెడ్ చెక్కులను ఎఫ్ఐసిసిఎల్ పేరుతో జారీచేయాలి. చెల్లించవలసిన గడువు తేదీల్లో చెక్కులు నగదులోకి మారేందుకు వీలుగా రుణగ్రహీతలు తగినంత బ్యాలెన్స్ నిర్వహించాలి. సదరు చెక్కులు జారీచేయబడిన బ్యాంకు అకౌంట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ మూసివేయబోమని లేదా సదరు చెక్కుల సమర్పణను ఆపేందుకు బ్యాంకుకు ఏదైనా కమ్యూనికేషన్ జారీచేయబోమని రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు. రుణగ్రహీతలు జారీచేసిన ఇసిఎస్/ చెక్కు డిజానర్ అయినప్పుడు, ఎఫ్ఐసిసిఎల్ యొక్క అంతర్గత విధానం ప్రకారం వర్తించే చెక్కు డిజానర్ చార్జీలను ఇలా డిజానర్ అయిన ప్రతిసారి చెల్లించవలసిన బాధ్యత రుణగ్రహీతలపై ఉంది. చట్టం కింద ఎఫ్ఐసిసిఎల్‌కి గల ఇతర హక్కులకు భంగం కలగకుండా, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్‌ల చట్టం, 1881, ఇండియన్ పీనల్ కోడ్, 1860 లేదా ఇతరత్రా ఉన్నవి, ఇలాంటి చార్జీ విధించబడవచ్చని స్పష్టంగా తెలియజేయబడింది మరియు దీనికి అంగీకరించారు. ఎఫ్ఐసిసిఎల్ ఏ కారణంతోనైనా ఇసిఎస్/చెక్కులను సమర్పించకపోతే, రుణగ్రహీతల యొక్క బాధ్యతను ఏ విధంగానూ ప్రభావితం చేయదని కూడా అంగీకరించారు మరియు అర్థంచేసుకున్నారు. ఈ క్లాజు నిబంధనల అనుసారం రుణగ్రహీతలు ఎఫ్ఐసిసిఎల్‌కి సమర్పించిన ఇసిఎస్ లేదా ఏవైనా పోస్టు డేటెడ్ చెక్కులు ఎఫ్ఐసిసిఎల్ వద్ద పోయినా, ధ్వంసమైనా, లేదా కనిపించకపోయినా, లేదా సంతకందారు లేదా సంతకందారుల్లో ఎవరైనా లేదా ఎక్కువ మంది (ఒకరి కంటే ఎక్కువ మంది ఉంటే) మరణం, దివాళా, ఉన్మాదం, అథారిటీ రద్దుచేయడం లేదా ఇతరత్రా లేదా డ్రాయీ బ్యాంకు లిక్విడేషన్ కారణంగా, ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయం మేరకు ఏ కారణంతోనైనా రీప్లేస్‌మెంట్ అవసరమైనందువల్ల నగదులోకి మారకపోతే, ఎఫ్ఐసిసిఎల్ నుంచి వర్తమానం అందినప్పటి నుంచి మూడు పని దినాల లోపు ఇలాంటి ఇసిఎస్/ చెక్కులను సబ్‌స్టిట్యూట్/రీప్లేస్‌మెంట్ చేయాలి. ఒక బ్యాంకు నుంచి మరొక బ్యాంకుకు ఇసిఎస్/పోస్టుడేటెడ్ చెక్కులను రుణగ్రహీతలు స్వాప్/ఇంటర్‌చేంజ్ చేయాలనుకుంటే, ఎప్పటికప్పుడు అమలులో ఉన్న ఎఫ్ఐసిసిఎల్ అంతర్గత విధానాల ప్రకారం వర్తించినట్లుగా ఎఫ్ఐసిసిఎల్‌కి స్వాప్ చార్జీలు చెల్లించి రుణగ్రహీతలు ఈ పని చేయవచ్చు.

## 3.4 ప్రీపేమెంట్

రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని మరియు దానిపై చెల్లించవలసివున్న వడ్డీని లేదా దానిలోని ఏదైనా కొంత మొత్తాన్ని ఎలాంటి ప్రీపేమెంట్ జరిమానా లేకుండా చెల్లించడానికి హక్కు ఉంటుంది. ఎఫ్ఐసిసిఎల్‌కి ఒక నెల ముందుగా రాతపూర్వక నోటీసు ఇవ్వడం ద్వారా ఏ సమయంలోనైనా బాకీ మొత్తాన్ని దానిపై అయిన వడ్డీతో కలిపి ముందుగానే తీర్చవచ్చు. ముందుగా చెల్లించిన మొత్తం దేనినీ ఈ ఒప్పందం కింద మళ్ళీ అప్పుగా తీసుకోకూడదు లేదా ఉపసంహరించుకోకూడదు.

## 3.5 చెల్లింపులో జాప్యం:

రుణగ్రహీతలు ఇఎంఐ మరియు ఇతర మొత్తాలను చెల్లించవలసిన గడువు తేదీల్లో సెట్ ఆఫ్ లేదా కౌంటర్‌క్లెయిమ్ లేకుండా మరియు డిఫాల్ట్ లేకుండా సంపూర్ణంగా చెల్లించాలి. ఇఎంఐని గడువు తేదీన చెల్లించవలసిన బాధ్యత గురించి రుణగ్రహీతలకు నోటీసు, వర్తమానం లేదా జ్ఞాపిక ఇవ్వబడదు. ఒకవేళ గడువు తేదీ లోపు డబ్బు చెల్లించడంలో జాప్యం జరిగితే, ఎఫ్ఐసిసిఎల్‌కి గల ఇతర హక్కులకు భంగం కలగకుండా, రుణ సారాంశం షెడ్యూలులో తెలియజేసిన రేట్లకు, ఎప్పటికప్పుడు ఎఫ్ఐసిసిఎల్ సవరించినట్లుగా రుణగ్రహీతలు చెల్లింపు ఆలస్య వడ్డీని చెల్లించాలి.

## 3.6 బాధ్యత ఉమ్మడిగా మరియు అనేక మందికి ఉంటుంది:

ఒకరి కంటే ఎక్కువ మంది రుణగ్రహీతలకు మరియు సహ-రుణగ్రహీతలకు రుణం ఇవ్వబడితే, రుణాన్ని తిరిగి చెల్లించవలసిన బాధ్యత రుణగ్రహీతలది మరియు సహ-రుణగ్రహీతలది మరియు ఈ ఒప్పందం కింద బాధ్యతలు నిర్వర్తించడం ఉమ్మడిగా మరియు అనేక మందిపై ఉంటుంది.

3.7 ఈ ఒప్పందంలోని ఈ క్లాజు నం. 3 మరియు ఏదైనా ఇతర క్లాజు కింద చెల్లించవలసిన చార్జీలను ఎఫ్ఐసిసిఎల్ తన స్వీయ నిర్ణయాధికారం మేరకు మాఫీ చేయవచ్చు మరియు ఈ విషయంలో ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయం అంతిమం మరియు రుణగ్రహీత దీన్ని శరణు కోరకూడదు.

# ఆర్టికల్ 4
## రుణ వితరణకు పూర్వ షరతు

4.1 రుణ వితరణ చేసేందుకు ఎఫ్ఐసిసిఎల్ యొక్క బాధ్యత ఈ కింది షరతులకు లోబడి ఉంటుంది:

(a) అరువు ఇవ్వడానికి ఎఫ్ఐసిఎల్‌కి కావలసిన వాటిని రుణగ్రహీతలు నెరవేర్చడం. రుణగ్రహీతల యొక్క పరపతివిలువ కోసం ఎఫ్ఐసిసిఎల్ ఉపయుక్తమని భావించిన విచారణలు చేయడానికి లేదా చేయించడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంటుంది; రుణగ్రహీతల యొక్క పరపతి విలువను నిరూపించేందుకు కావలసినట్లుగా వాళ్ళ యొక్క ప్రమాణపత్రాలను అడగటానికి కూడా ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది.

(b) ఆర్టికల్ 8లో నిర్వచించినట్లుగా డిఫాల్ట్ సంఘటనలు ఏవీ జరగకూడదు, మరియు సదరు ఆర్టికల్‌లో తెలియజేసినట్లుగా సమయం లేదా నోటీసు ల్యాప్స్ వల్ల డిఫాల్ట్ అయ్యే సంఘటన ఏదీ జరిగివుండకూడదు లేదా కొనసాగుతుండకూడదు;

(c) స్థిరాస్తి స్వాధీనం/నిర్మాణం/ఇంప్రూమెంట్ కోసం తమకు రుణ వితరణ అవసరమనే విషయాన్ని రుణం కోసం అభ్యర్థించే సమయంలో ఎఫ్ఐసిసిఎల్‌కి రుణగ్రహీతలు సంతృప్తి కలిగించాలి మరియు రుణ వితరణ మొత్తాలను ప్రతిపాదితపనికి వినియోగిస్తున్నట్లుగా ఎఫ్ఐసిసిఎల్‌కి సంతృప్తికరమైన సాక్ష్యాధారాలు సమర్పించాలి;

(d) ఇవ్వబడిన ఉద్దేశానికి రుణాన్ని వినియోగించడాన్ని మరియు/లేదా ఈ ఒప్పందం కింద రుణగ్రహీతలు బాధ్యతలను నిర్వర్తించడాన్ని అసంబద్ధంగా చేసే అసాధారణ పరిస్థితులు ఏవీ జరిగి ఉండకూడదు;

(e) ఒకవేళ సెక్యూరిటీ విలువ గణనీయంగా క్షీణిస్తే ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయించిన అదనపు సెక్యూరిటీని కల్పించవలసిందిగా రుణగ్రహీతలను అడగడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది దీన్ని సమర్పించవలసిన బాధ్యత రుణగ్రహీతలకు ఉంది;

(f) ఎఫ్ఐసిసిఎల్ ప్రత్యేకంగా అనుమతిస్తే తప్ప స్థిరాస్తి స్వాధీనం/నిర్మాణానికి పాక్షికంగా ఫైనాన్స్ అందించేందుకు రుణగ్రహీతలు వాళ్ళ సొంత వాటాను సంపూర్ణంగా వినియోగించుకున్నారు (అంటే రుణం ఉంచి స్థిరాస్తి వ్యయం తీసేయగా);

(g) ఎఫ్ఐసిసిఎల్‌కి సంతృప్తి కలిగించే రూపంలో రుణగ్రహీతలు ఈ కింది వాటిని డెలివర్ చేయాలి:

i) రుణం పొందడానికి మరియు సెక్యూరిటీ కల్పించడానికి రుణగ్రహీతలకు గల అధికారం మరియు రుణం పొందడానికి/సెక్యూరిటీ కల్పించడానికి కావలసిన అనుమతులు, సమ్మతులు మరియు ఆమోదాలు పొందడం;

ii) సెక్యూరిటీ డాక్యుమెంట్లు మరియు/లేదా గ్యారంటీ;

iii) స్థిరాస్తి నిర్మించబడి సిద్ధంగా ఉంటే లేదా నిర్మించవలసివున్న స్థిరాస్తి అయితే, దానిపై రుణ భారాలు లేకుండా స్పష్టంగా మరియు మార్కెట్ చేయదగిన టైటిల్ రుణగ్రహీతలకు ఉందని లేదా నిర్మాణం చేపట్టే భూమిని ఎఫ్ఐసిసిఎల్ పేరుతో తనఖా పెట్టగల సామర్థ్యం ఉందని సాక్ష్యాధారాలు మరియు ఆస్తి నిర్మాణంలో ఉన్న చోట, స్థిరాస్తి బిల్డర్/డెవలపర్‌తో విక్రయ ఒప్పంద లేఖ కోసం చెల్లుబాటయ్యే ఒప్పందం ఉన్నట్లుగా సాక్ష్యం.

iv) ఎఫ్ఐసిసిఎల్‌కి ఆమోదయోగ్యమైనట్లుగా బీమా రక్షణ

v) నిర్మించబడే ఆస్తి భూమి లేదా ఆస్తి విక్రయానికి సబ్‌సిస్టింగ్ కాంట్రాక్టుకు సాక్ష్యాధారాలు.

vi) రుణ వితరణను ఈ ఒప్పందం తేదీ నుంచి ఆరు నెలల తరువాత చేస్తే, అప్పటికే సమర్పించిన అప్‌డేటెడ్ వెర్షన్ డాక్యుమెంట్‌లతో సహా, ఇలాంటి సమాచారం మరియు డాక్యుమెంట్లు సమర్పించడం.

**ఆర్టికల్ 5**
**సెక్యూరిటీ**

5.1 రుణం, వడ్డీ, ఫీజు, చార్జీలు, నిబద్ధత చార్జీలు, అపరాధ చార్జీలు మరియు ఖర్చులను మరియు ఎఫ్ఐసిసిఎల్‌కి ఈ ఒప్పందం కింద బకాయివున్న మరియు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించవలసిన మరియు పునర్‌చెల్లింపుకు ఆస్తిపై మరియు ఎప్పటికప్పుడు ఎఫ్ఐసిసిఎల్‌కి అవసరమైనట్లుగా ఇతర ఆస్తులను ఎఫ్ఐసిసిఎల్ పేరుతో తనఖా రూపంలో మొదటి చార్జీ కల్పించడం ద్వారా సెక్యూరిటీ కల్పించడానికి రుణగ్రహీతలు బేషరతుగా అంగీకరిస్తున్నారు.

5.2 రుణం పొందడానికి రుణగ్రహీతలు కల్పించవలసిన తనఖా లేదా ఇదైనా ఇతర సెక్యూరిటీ మరియు/లేదా అదనపు సెక్యూరిటీ రకాన్ని తన విశేషాధికారం మేరకు నిర్ణయించడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి వాక్కు ఉంది.

5.3 రుణగ్రహీతలు రుణం కోసం ఏవైనా బాండ్‌లు లేదా ప్రామిసరీ నోట్‌లు మరియు ఇలాంటి ఇతర డాక్యుమెంట్లు, పవర్ ఆఫ్ అటార్నీ మరియు ఒప్పందాలను ఎఫ్ఐసిసిఎల్‌కి అవసరమైనట్లుగా అమలు చేయాలి. ఇలాంటి డాక్యుమెంట్ల ఒరిజినల్స్‌ని ఎఫ్ఐసిసిఎల్ యొక్క సురక్షితమైన కస్టడీలో ఉంచబడతాయి.

| | | |
|---|---|---|
| | | ఎఫ్ఐసిసిఎల్ తరపున |
| రుణగ్రహీత | సహ-రుణగ్రహీత | అధీకృత సంతకందారు |

5.4 ఇక్కడ ఇవ్వబడిన సెక్యూరిటీలను రుణగ్రహీతలు పొందిన రుణానికి సంబంధించి సెక్యూరిటీ కొనసాగుతున్న సెక్యూరిటీగా భావించబడుతుంది. రుణానికి సంబంధించిన బకాయిలన్నిటినీ ఎఫ్ఐసిసిఎల్‌కి సంతృప్తి కలిగించేలా సంపూర్ణంగా చెల్లించేంత వరకు సెక్యూరిటీలను డిశ్చార్జి చేసినట్లు కాదు మరియు రుణగ్రహీతలకు రాతపూర్వకంగా ఏదైనా సెక్యూరిటీకి సంబంధించి డిశ్చార్జ్ ఇవ్వడానికి ఎఫ్ఐసిసిఎల్ సమ్మతిస్తోంది.

5.5 మొదటిసారి రుణ వితరణ చేసిన తేదీ నుంచి ఏడు రోజుల లోపు లేదా ఎఫ్ఐసిసిఎల్ ఆదేశించినట్లుగా సెక్యూరిటీలు కల్పించాలి. పై వాటిని అనువర్తించడంలో రుణగ్రహీతలు ఏదైనా జాప్యం చేస్తే 4% చొప్పున అదనపు వడ్డీ రేటు విధించడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది మరియు చెల్లించవలసివున్న రుణంలో భాగంగా ఉంటాయని భావించాలి. ఎఫ్ఐసిసిఎల్‌కి గల ఇతర హక్కులు మరియు పరిష్కారాలకు భంగం కలగకుండా అదనపు వడ్డీ రేటు చెల్లించవలసిన బాధ్యత ఉండాలి.

5.6 ఈ ఒప్పందం చెలామణిలో ఉన్నప్పుడు ఏ సమయంలోనైనా, రుణగ్రహీతలు ఇచ్చిన సెక్యూరిటీలు ఎఫ్ఐసిసిఎల్‌కి బకాయివున్న మొత్తాన్ని కవర్ చేసేందుకు తగినంత లేదని ఎఫ్ఐసిసిఎల్ అభిప్రాయపడితే, ఎఫ్ఐసిసిఎల్ సలహా మేరకు, ఇలాంటి తరుగును కవర్‌చేసేందుకు ఎఫ్ఐసిసిఎల్‌కి ఆమోదయోగ్యమైన అదనపు సెక్యూరిటీని రుణగ్రహీతలు ఎఫ్ఐసిసిఎల్‌కి సమర్పించవలసిందిగా ఎఫ్ఐసిసిఎల్ సూచించవచ్చు. సదరు రుణానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఎఫ్ఐసిసిఎల్‌కి అవసరమైనట్లు ఇలాంటి ఇతర డాక్యుమెంట్లు ఇస్తామని రుణగ్రహీతలు వాగ్దానం చేస్తున్నారు.

**ఆర్టికల్ 6**
**రుణగ్రహీతల రిప్రజెంటేషన్ మరియు వారంటీలు**

6.1 రుణగ్రహీత(లు) ఇందుమూలంగా ప్రకటించునది, సూచించునది మరియు అధికారం ఇచ్చునది ఏమనగా:

a) రుణగ్రహీతలు పెట్టుకున్న రుణ దరఖాస్తు ఆధారంగా మరియు వాళ్ళు చేసిన రిప్రజెంటేషన్‌లపై విశ్వాసంతో మరియు అవి నిజమైనవని మరియు కరెక్టు అయినవని నమ్మి రుణం మంజూరుచేయడానికి ఎఫ్ఐసిసిఎల్ అంగీకరించిందని రుణగ్రహీతలకు తెలుసు;

b) రుణగ్రహీతలు వాళ్ళ దరఖాస్తులో ఇచ్చిన సమాచారం మరియు రుణానికి సంబంధించి ఎఫ్ఐసిసిఎల్‌కి సమర్పించిన ఏదైనా పూర్వ లేదా తదుపరి సమాచారం లేదా వివరణ అన్ని అంశాల్లోనూ నిజమని, సంపూర్ణమని మరియు రుణం ఇచ్చేలా ఎఫ్ఐసిసిఎల్‌ని ప్రేరేపించేందుకు అవసరమైన సమాచారం లేదా వాస్తవం దేనినీ వదిలేయలేదు.

(c) దరఖాస్తు చేసిన తరువాత రుణగ్రహీతల యొక్క ఆర్థిక స్థితిలో ప్రతికూల భౌతిక మార్పు లేదని లేదా దరఖాస్తులో అభ్యర్థించిన విధంగా రుణ మంజూరును ప్రభావితం చేసేలా ఎఫ్ఐసిసిఎల్ ప్రయోజనాలకు భంగం కలిగించే సంఘటన ఏదీ కలగలేదు.

(d) ఆస్తి మొత్తం లేదా దానిలో కొంత భాగంపై తనఖాలు, చార్జీలు, లిస్పెండెన్స్ లేదా ధారణాధికారాలు లేదా ఇతర రుణ భారాలు లేవు లేదా ఏదైనా రైట్ ఆఫ్ వే, లైట్ లేదా ఇతర ఈజ్‌మెంట్స్ లేదా నరైన మద్దతు లేవు;

(e) ఆస్తికి సంబంధించి ప్రచురించిన లేదా అందిన లేదా వీటికి విరుద్ధంగా ఎక్విజిషన్ లేదా రిక్విజిషన్ జారీచేయలేదు, ఆస్తి లేదా దానిలో ఏదైనా భాగంపై ప్రతికూల క్లెయిమ్ చేయలేదు లేదా ఏదైనా ఉద్దేశం కోసం ఆస్తిని రిజర్వు చేయలేదు;

(f) రుణగ్రహీతలు సంపూర్ణంగా ఆస్తిని సీజ్‌చేశారు మరియు కలిగివున్నారు మరియు హక్కు కలిగివున్నారు మరియు ఆస్తిపై స్పష్టమైన మరియు మార్కెట్ చేయదగిన టైటిల్ కలిగివున్నారు మరియు ఎఫ్ఐసిసిఎల్ పేరుతో తనఖా పెట్టగల సామర్థ్యం ఉంది;

(g) ఈ ఒప్పందం తేదీ నాటికి, రుణగ్రహీతలపై లిటిగేషన్, ప్రొసీడింగ్ లేదా వివాదం లేదా చర్య పెండింగులో లేదు లేదా దీన్ని ప్రతికూలంగా నిర్ధారించడం రుణాన్ని తిరిగిచెల్లించగల రుణగ్రహీతల సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేయవచ్చు లేదా రుణగ్రహీతల యొక్క ఆర్థిక స్థితిపై భౌతికంగా ప్రతికూల ప్రభావం చూపిస్తుందని రుణగ్రహీతలను బెదిరించలేదు;

(h) ఆస్తిని లేదా ఆస్తిలోని ఏదైనా మెటీరియల్ లోపాన్ని లేదా వెల్లడించకుండా ఉన్న మరియు/లేదా ఎఫ్ఐసిసిఎల్‌కి పక్షపాతంగా ప్రభావితం చేసే లేదా ఆస్తికి సంబంధించిన టైటిల్ డీడ్స్‌ని ఎఫ్ఐసిసిఎల్‌కి అందుబాటులో ఉంచిన దాని టైటిల్‌ని ప్రభావితం చేసే ఏవైనా డాక్యుమెంట్లు, తీర్పు లేదా న్యాయ ప్రక్రియ లేదా ఇతర చార్జీలు లేదా ఏదైనా లేటెంట్ లేదా పేటెంట్ డిఫెక్ట్ ఉన్నట్లుగా రుణగ్రహీతలకు తెలియదు మరియు ఎఫ్ఐసిసిఎల్‌కి అవసరమైనట్లుగా ఇతర డాక్యుమెంట్లను సమర్పించాలి;

(i) రుణగ్రహీతల యొక్క ఆస్తి కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం యొక్క లేదా ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు యొక్క లేదా ఇతర ప్రభుత్వ రంగ సంస్థ లేదా స్థానిక అథారిటీ యొక్క స్కీమ్‌ల పేటిల్లోనే చేర్చలేదు లేదా కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఏదైనా స్కీమ్ కింద లేదా ఏదైనా కార్పొరేషన్ లేదా మున్సిపల్ కమిటీ, గ్రామ పంచాయతీ తదితర వాటి యొక్క ఏదైనా రోడ్డు ఎలైన్‌మెంట్ లేదా వెడల్పు లేదా నిర్మాణం వల్ల ప్రభావితం కాలేదు;

(j) స్థిరాస్తికి సంబంధించి ఏదైనా కోర్టులో దావా పెండింగులో లేదు లేదా స్థానిక సంస్థలకు చెందిన మున్సిపల్ చట్టం లేదా గ్రామ పంచాయతీ లేదా స్థానిక అథారిటీస్, లేదా ఈ చట్టాలు పేటి కిందా ఏదైనా ప్రక్రియలోని నిబంధనలను ఉల్లంఘించినందుకు నోటీసు ఏదీ జారీచేయబడలేదు;

(k) రుణం పొందడానికి కావలసిన అనుమతులు, ఆమోదాలు, సమ్మతులు లేదా మంజూరులను ప్రభుత్వం లేదా ఏదైనా చట్టబద్ధ సంస్థ, ఆర్థిక సంస్థ, ఏజెన్సీ లేదా అథారిటీ నుంచి పొందారు మరియు ఎఫ్ఐసిసిఎల్‌కి బకాయివున్న మొత్తాలన్నిటినీ సంపూర్ణంగా తిరిగిచెల్లించేంత వరకు ఎల్లవేళలా సెక్యూరిటీ కల్పిస్తున్నారు, ఇలాంటి అనుమతులు, ఆమోదాలు, సమ్మతులు లేదా మంజూరులు చెల్లుబాటయ్యేలా మరియు చెల్లుబాటుగావుండేలా చూస్తారు;

(l) స్థిరాస్తి నిర్మాణాన్ని ప్రభావితం చేసేలా భౌతిక మార్పు జరగలేదు.

(m) తమ ఆస్తులు లేదా అండర్‌టేకింగ్స్‌లో కొన్నిటిని లేదా పేటినైనా అడ్మినిస్ట్రేషన్, రీఆర్గనైజేషన్, ఇన్‌సాల్వెన్సీ, దివాళా లేదా రిసీవర్, అడ్మినిస్ట్రేటర్ లేదా కోర్టు ఆఫీసర్ నియామకం కోసం, రుణగ్రహీతలపై ఎలాంటి చర్య తీసుకోలేదు లేదా ఏవైనా చర్యలు తీసుకోలేదు లేదా చట్టపరమైన చర్యలు ప్రారంభించలేదు లేదా రుణగ్రహీతలపై చర్య తీసుకుంటామని బెదిరించలేదు;

(n) స్థిరాస్తి నిర్మాణాన్ని ప్రభావితం చేసే భౌతిక మార్పులు ఏవీ కలగలేదు;

(o) ఈ ఒప్పందం అమలు మరియు డెలివరి మరియు దీనికింద దాని ఉత్తరదాయిత్వాల పనితనం (1) అభ్యర్థులు లోబడి ఉండవలసిన వర్తించే ఏదైనా చట్టం, శాసనం లేదా రెగ్యులేషన్ లేదా ఏదైనా జడ్జిమెంట్ లేదా డిక్రీలతో జోక్యంచేసుకోదు, (2) సంఘర్షణ కలిగించదు లేదా ఏవైనా నిబంధనల ఉల్లంఘన కలిగించదు లేదా రుణగ్రహీతలు పార్టీగా ఉన్న ఇప్పుడున్న ఏదైనా ఒడంబడిక, షరతులు మరియు స్టిప్యులేషన్స్‌ని ఉల్లంఘించదు లేదా (3) రుణగ్రహీతల యొక్క మెమొరాండమ్ అండ్ ఆర్టికల్స్ అసోసియేషన్/భాగస్వామ్య ఒప్పందం/సొసైటీ బైలాస్ లేదా ఇతర రాజ్యాంగపరమైన డాక్యుమెంట్ల యొక్క ప్రొవిజన్ దేనిలోనూ సంఘర్షణ లేదా ఉల్లంఘన కలిగించదు;

(p) రుణగ్రహీతల యొక్క ఆర్థిక స్థితిలో భౌతిక ప్రతికూల మార్పు లేదు లేదా ఈ ఒప్పందం కింద రుణగ్రహీతల యొక్క నిర్వర్తించగల బాధ్యతల్లో కొన్ని లేదా అన్నిటినీ భౌతికంగా మరియు/లేదా ప్రతికూలంగా ప్రభావితం చేసేలా రుణగ్రహీతల యొక్క తాజా ఆడిటెడ్ ఫైనాన్షియల్స్ తేదీ నుంచి ఎఫ్ఐసిసిఎల్ ప్రయోజనాలకు భంగం కలిగించే సంఘటన ఒక్కటి కూడా జరగలేదు;

(q) అప్పుతీసుకోవడానికి భౌతికంగా నష్టం కలిగించే వాస్తవాలు, పరిస్థితులు లేదా సంఘటనలు, ఇక్కడ ఇవ్వబడిన మరియు/లేదా రుణానికి మరియు/లేదా రుణగ్రహీతల ఆర్థిక స్థితికి సంబంధించిన బాధ్యతలను నిర్వర్తించగల రుణగ్రహీతల సమర్థత మరియు తనకు గల హక్కులను వినియోగించేందుకు ఎఫ్ఐసిసిఎల్‌కి గల సమర్థత మరియు రుణం కింద రుణగ్రహీతలు చెల్లించవలసివున్న మొత్తాలను చెల్లించడం మరియు పునర్‌చెల్లింపు పొందడానికి అవరోధంగా ఉన్న సంఘటనలు కలగలేదు లేదా రుణగ్రహీతల అంచనాలో జరిగే అవకాశం లేదు;

(r) స్థిరాస్తిని స్వాధీనంచేసుకునే/నిర్మాణం చేసే బాధ్యత రుణగ్రహీతలది మరియు స్థిరాస్తి నిర్మాణం డెలివరి/నిర్మాణంలో జరిగిన ఏదైనా జాప్యానికి ఐఎఫ్‌సిసిఎల్‌ని బాధ్యురాలిని చేయకూడదు. పై విషయానికి సంబంధించి ఏదైనా బాధ్యత నుంచి ఐఎఫ్‌సిసిఎల్‌కి రుణగ్రహీతలు విముక్తి కల్పిస్తున్నారు మరియు ఆస్తులు డెలివర్ చేయబడలేదనే కారణంతో నిర్ణీత రుణ వాయిదాలను చెల్లించకుండా రుణగ్రహీతలు నిలిపివేయకూడదు;

| రుణగ్రహీత | సహ–రుణగ్రహీత | ఐఎఫ్‌సిసిఎల్ తరఫున<br>అధీకృత సంతకందారు |
|---|---|---|

(s) క్రెడిటార్‌గా లేదా ఎఫ్ఐసిసిఎల్‌గా తనకు గల ప్రయోజనాలను మరియు హక్కులను కాపాడుకునేందుకు మరియు ఇక్కడ ఇవ్వబడిన నిబంధనలు మరియు/లేదా వాటి అనుసారం ఎఫ్ఐసిసిఎల్ తీసుకున్న లేదా ఒదిలేసిన సదుపాయాలకు సంబంధించి ఎఫ్ఐసిసిఎల్ ఈ కింద తీసుకున్న ఏవైనా చర్య లేదా చర్యలకు లేదా ఇందుమూలంగా ఆలోచిస్తున్న లావాదేవీ లేదా సదుపాయాలకు సంబంధించి, ప్రత్యక్ష, పరోక్ష లేదా సందర్భోచిత పరిహారం లేదా దండనీయ డేమేజ్‌లు వేటినైనా ఏ కారణాలతోనూ మరియు /లేదా పరిస్థితుల్లోనూ ఎఫ్ఐసిసిఎల్ నుంచి క్లెయిమ్ లేదా రికవర్ చేయబోమని రుణగ్రహీతలు సూచిస్తున్నారు మరియు వాగ్దానం చేస్తున్నారు;

(t) రుణ వాయిదాలను లేదా ఈ ఒప్పందంలోని నిబంధనల ప్రకారం రుణగ్రహీతల నుంచి రావలసిన ఇతర మొత్తాలను తిరిగిచెల్లించడంలో విఫలమైతే, తనకు ఉపయుక్తమని ఎఫ్ఐసిసిఎల్ భావించిన విధానంలో స్థిరాస్తిని విక్రయించడానికి, అన్యాక్రాంతం చేయంచడానికి లేదా రుణభారం కల్పించడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి పూర్తి స్వేచ్ఛ ఉంది ఎలాంటి ఆటంకం లేదా నిరసన లేకుండా సదరు ఆస్తిని ప్రశాంతంగా ఖాళీ చేస్తారు మరియు స్వాధీనం చేస్తారు మరియు స్థిరాస్తిని స్వాధీనం చేసుకోవడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి పూర్తి స్వేచ్ఛ ఉంది.

6.2 రుణగ్రహీతల యొక్క ఆర్థిక లేదా ట్రేడింగ్ పొజిషన్ లేదా వృద్ధిఅవకాశాలకు భౌతికమైన ఏదైనా అంశంలో రిప్రజెంటేషన్ మరియు వారంటీలు నిజంకాకపోవడం, ఖచ్చితత్వం కాకపోవడం లేదా తప్పుదోవపట్టించడం కలిగిస్తూ ఈ ఒప్పందం తేదీ తరువాత ఉత్పన్నమయ్యే ఏవైనా పరిస్థితులు తెలిస్తే వెంటనే రాతపూర్వకంగా ఎఫ్ఐసిసిఎల్‌కి తెలియజేస్తామని రుణగ్రహీతలు వాగ్దానం చేస్తున్నారు.

## ఆర్టికల్ 7
## ఒడంబడికలు

**7.1 నిశ్చయాత్మక ఒడంబడికలు:**

7.1 రాతపూర్వకంగా ఎఫ్ఐసిసిఎల్ మాఫీచేసేంత వరకు ఈ ఒప్పందం కింద సొమ్ము బకాయి ఉన్నంత కాలం, మరియు ఈ కింద బకాయివున్న సొమ్ము మొత్తాన్ని పూర్తిగా చెల్లించేంత వరకు అవుట్‌స్టాండింగ్‌గా ఉండిపోతాయని రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు మరియు వాగ్దానం చేస్తున్నారు:

(a) ఎఫ్ఐసిసిఎల్‌కి తెలియజేసిన ఉద్దేశాలకు, అంటే ఆస్తి కొనుగోలు/నిర్మాణం/ఇంప్రూమెంట్/ఎక్స్‌టెన్షన్‌కి రుణాన్ని ఉపయోగిస్తామని మరియు ఇతర పనులు వేటికీ ఉపయోగించబోమని;

(b) రుణాన్ని మరియు దానిపై అయిన వడ్డీని మరియు ఒప్పందం కింద ఎఫ్ఐసిసిఎల్‌కి బకాయివున్న ఇతర మొత్తాన్ని ఎఫ్ఐసిసిఎల్ డిమాండు చేసినప్పుడు చెల్లిస్తాము. రీపేమెంట్ షెడ్యూలును తెలియజేయడం/ఇవ్వడంతో నిమిత్తం లేకుండా, ఇక్కడ తెలియజేసిన ఒప్పందం కింద ఇతర బకాయిలతో పాటు రుణం మొత్తం ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించబడటానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది.

(c) నియమ నిబంధనలన్నిటినీ పొందుతామని, పాటిస్తామని మరియు ఈ ఒప్పందం కింద తన బాధ్యతలను నిర్వర్తించడానికి కావలసిన అధీకృతం, ఆమోదాలు, లైసెన్స్‌లు మరియు సమ్మతులు అన్నిటినీ సంపూర్ణంగా నిర్వహించడానికి మరియు అమలుచేయడానికి అవసరమైనవన్నీ చేస్తామని మరియు ఈ ఒప్పందం చట్టబద్ధంగా ఉండేలా, చెల్లుబాటయ్యేలా, అమలయ్యేలా లేదా స్వీకరించబడేలా చూస్తాము;

(d) రుణగ్రహీతలను ప్రభావితం చేసే ఏదైనా భౌతిక వివాదం, మధ్యవర్తిత్వం లేదా ఇతర ప్రొసీడింగ్స్‌ని, రుణగ్రహీతలకు విరుద్ధంగా డబ్బు కోసం క్లెయిమ్ చేస్తూ ఎవరైనా వ్యక్తులు ప్రొసీడింగ్ ప్రారంభించినప్పుడు లేదా బెదిరించినప్పుడు వెంటనే ఎఫ్ఐసిసిఎల్‌కి తెలియజేస్తాము;

(e) రుణగ్రహీతలను ప్రభావితం చేసే లేదా ఈ ఒప్పందం కింద తన బాధ్యతలను నిర్వర్తించగల సమర్థతను ప్రభావితం చేసే ఏదైనా సంఘటన జరిగితే వెంటనే ఎఫ్ఐసిసిఎల్‌కి తెలియచేస్తాము;

(f) ఏదైనా డిఫాల్ట్ సంఘటన జరిగితే మరియు దీన్ని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలను వెంటనే ఎఫ్ఐసిసిఎల్‌కి తెలియచేస్తాము మరియు ఎఫ్ఐసిసిఎల్ కోరితే ఎప్పటికప్పుడు రాతపూర్వకంగా ధృవీకరిస్తాము, డిఫాల్ట్ కలగలేదని మరియు కొనసాగుతోందని తెలియజేస్తాము;

(g) స్థిరాస్తి కొనుగోలు/నిర్మాణాన్ని సంపూర్ణంగా పూర్తిచేస్తామని మరియు సంబంధిత మున్సిపల్ మరియు లేదా ఇతర అధికారులు జారీచేసిన వృత్తి/పూర్తిచేసిన సర్టిఫికెట్ కాపీని తీసుకొని ఎఫ్ఐసిసిఎల్‌కి సమర్పిస్తాము. రుణగ్రహీతలకు మరియు బిల్డర్/డెవలపర్/వెండర్‌కి మధ్యలో విక్రయ కాంట్రాక్టు చెల్లుతుంది మరియు కట్టుబడివుండాలి;

(h) రుణగ్రహీతల ఉద్యోగం/వ్యాపారం లేదా వృత్తిలో ఏదైనా మార్పు ఉంటే 7 రోజుల లోపు ఎఫ్ఐసిసిఎల్‌కి తెలియజేస్తాము;

(e) ఆస్తిని ఉంచుకోవడానికి సంబంధించిన నియమ నిబంధనలన్నిటినీ సక్రమంగా మరియు సంపూర్ణంగా పాటిస్తామని మరియు సంబంధిత సహకార సొసైటీ, అసోసియేషన్, కంపెనీ లేదా ఏదైనా అథారిటి యొక్క నియమ నిబంధనలన్నిటినీ వాటి చట్టాల ప్రకారం పాటిస్తాము మరియు మరియు ఆస్తి లేదా వినియోగానికి సంబంధించిన ఇతర చార్జీలు, బకాయలు మరియు నిర్వహణ చార్జీలను చెల్లిస్తాము;

(j) ఎఫ్ఐసిసిఎల్‌కి అవసరమైన విలువకు అగ్ని మరియు ఇతర సంప్రదాయ రిస్కు మరియు ప్రమాదాలకు ఎఫ్ఐసిసిఎల్‌కి ఆమోదయోగ్యమైన ఏదైనీ కంపెనీ వద్ద ఆస్తికి బీమా కల్పిస్తాము మరియు పాలసీ కింద ఎఫ్ఐసిసిఎల్ ఏకైక లబ్ధిదారుగా ఉంటుంది మరియు అవసరమైనప్పుడు సాక్ష్యాధారాలు సమర్పిస్తాము;

(k) ఆస్తిని తనిఖీ చేసేందుకు సహేతుకమైన సమయాలన్నిటిలోనూ ఆస్తికి ప్రవేశసౌలభ్యం కలిగివుండేందుకు ఎఫ్ఐసిసిఎల్‌ని, దాని అధికారులను, ఉద్యోగులను, ఏజెంట్లనులేదా ఎఫ్ఐసిసిఎల్ అధీకృతం ఇచ్చిన ఎవరైనా వ్యక్తిని అనుమతిస్తాము;

(l) ఏదైనా ప్రభుత్వ సంస్థకు లేదా అథారిటికి ఎప్పటికప్పుడు చెల్లించవలసివున్న పన్నులు, ఎసెస్‌మెంట్ బకాయిలు, డ్యూటీలు మరియు ఇతర చార్జీలను క్రమంతప్పకుండా చెల్లిస్తాము;

(m) ఈ ఒప్పందం కింద లేదా దీనికింద జారీచేసిన ఏవైనా ఇన్‌స్ట్రుమెంట్‌లపై విధించే అన్ని ప్రభుత్వ చార్జీలు, పన్నులు లేదా జరిమానాలను ఐఎఫ్‌సిసిఎల్‌కి చెల్లిస్తాము మరియు రీయింబర్స్ చేస్తాము;

(n) ఈ ఒప్పందం ఉద్దేశాన్ని నిర్వహించేందుకు అవసరమైనట్లుగా చర్యలు మరియు ఒప్పందాలు, డాక్యుమెంట్లు అండర్‌టేకింగ్స్ లాంటి వాటిని ఐఎఫ్‌సిసిఎల్ అభ్యర్థించినప్పుడు చేస్తాము మరియు అమలుచేస్తాము;

(o) ఐఎఫ్‌సిసిఎల్‌కి అవసరమైన విధానంలో మరియు రూపంలో సెక్యూరిటి కల్పిస్తాము మరియు సెక్యూరిటి డాక్యుమెంట్లను అమలుచేస్తాము.

(p) స్థిరాస్తి నిర్మాణం పురోగతిని ఎప్పటికప్పుడు రెగ్యులర్ విరామాల్లో ఎఫ్ఐసిసిఎల్‌కి తెలియజేస్తాము మరియు ఆస్తి కనుక ఖాళీ భూమి అయితే సంవత్సరం లోపు ఆస్తిపై నిర్మాణం ప్రారంభిస్తాము.

(q) ఎఫ్ఐసిసిఎల్‌కి అవసరమైన రూపంలో మరియు రీతిలో సెక్యూరిటి కల్పించాలి మరియు సెక్యూరిటి డాక్యుమెంట్లు అమలుపరచాలి.

**7.2 ప్రతికూల ఒడంబడికలు:**

ఈ ఒప్పందం కింద బకాయివున్న మొత్తాలు అవుట్‌స్టాండింగ్‌గా ఉండిపోయినంత కాలం మరియు ఈ కింద బకాయివున్న డబ్బు మొత్తాన్ని సంపూర్ణంగా చెల్లించేంత వరకు, ఐఎఫ్‌సిసిఎల్ నుంచి రాతపూర్వక అనుమతి లేకుండా ఈ కిందివి చేయబోమని రుణగ్రహీతలు ఒప్పుకుంటున్నారు మరియు వాగ్దానం చేస్తున్నారు:

(a) రుణం సొమ్మును స్పెక్యులేటివ్ లేదా సంఘ వ్యతిరేక లేదా అక్రమ లేదా రుణం మంజూరు చేయబడిన ఉద్దేశానికి కాకుండా ఇతర ఏదైనా ఉద్దేశానికి ఉపయోగించుట.

(b) స్వాధీనంలో ఉన్న ఆస్తిని లేదా దానిలోని ఏదైనా భాగాన్ని అద్దెకు లేదా లీజుకు లేదా లీవ్ అండ్ లైసెన్స్‌కి లేదా ఇతరత్రా ఇవ్వబోము;

(c) ఆస్తిలో లేదా దానిలో ఏదైనా భాగాన్ని విక్రయించము, తనఖా పెట్టము, లీజుకు ఇవ్వము, సరెండర్ చేయము లేదా ఏవిధంగానూ అన్యాక్రాంతం లేదా బదిలీ చేయము లేదా మూడవ పక్షానికి ప్రయోజనాలు కల్పించము లేదా ఆస్తిపై ఎలాంటి చార్జి కలిగివుండటానికి, రుణ భారం కల్పించడానికి లేదా ఏ రకమైన ధారణాధికారం కల్పించడానికి అనుమతించము;

(d) స్థిరాస్తి ఉపయోగాన్ని మార్చబోము;

(e) రుణగ్రహీతల యొక్క మరొక ఆస్తితో లేదా పక్క ఆస్తితో విలీనం, అమాల్గమేషన్ చేయము లేదా ఆస్తిపై ఏదైనా రైట్ ఆఫ్ వే లేదా ఇతర ఈజ్‌మెంట్ కల్పించబోము;

(f) మూడవ వ్యక్తి ఎవరైనా ఆస్తితో లావాదేవీ జరిపేందుకు వీలు కల్పిస్తూ వాళ్ళకు పవర్ ఆఫ్ అటార్నీ, ఇండెమ్నిటి లేదా ఏదైనా ఇతర ఒప్పందం అమలుచేయము.

(g) ఆస్తికి ఏదైనా కుటుంబ ఏర్పాటు లేదా విభజన లేదా ఆస్తి ఒడంబడికను హెచ్‌యుఎఫ్ ఆస్తికి మార్చబోము;

(h) రుణాన్ని వడ్డీ మరియు ఏవైనా ఇతర మొత్తాలను ఎఫ్ఐసిసిఎల్ యొక్క నిబంధనల ప్రకారం సంపూర్ణంగా తిరిగిచెల్లించకుండా ఉద్యోగం లేదా వ్యాపారం లేదా దీర్ఘకాలిక బసకోసం భారతదేశాన్ని వదిలి విదేశాలకు వెళ్ళము.

(i) ఎఫ్ఐసిసిఎల్ నుంచి ముందుగా రాతపూర్వక సమ్మతి తీసుకోకుండా ఇదే ఉద్దేశానికి ఎవరైనా వ్యక్తి/బ్యాంకు/ఆర్థిక సంస్థ నుంచి మరింతగా రుణం మరియు/లేదా ఆర్థిక సదుపాయం పొందుట;

| | | |
|---|---|---|
| | | ఎఫ్ఐసిసిఎల్ తరఫున |
| రుణగ్రహీత | సహ–రుణగ్రహీత | అధీకృత సంతకందారు |

(1) ఈ రుణం పొందిన ఉద్దేశం కోసం ఎవరైనా వ్యక్తి/బ్యాంకు/ఆర్థిక సంస్థ నుంచి మరింతగా రుణం /ఆర్థిక సదుపాయం పొందము;

## ఆర్టికల్ 8
## డిఫాల్ట్ సంఘటనలు

8.1 ఈ కింది సంఘటనల్లో ఏవైనా, లేదా ఇలాంటి సంఘటనలు ఏవైనా కలిగితే, ప్రతి ఒక్కటీ డిఫాల్ట్ సంఘటన కిందకు వస్తుంది:

(a) డబ్బు చెల్లించకపోవడం:

రుణగ్రహీతలు అసలు లేదా వడ్డీ లేదా ఈ ఒప్పందం లేదా రుణం కింద ఇతరత్రా చెల్లించవలసివున్న మొత్తాలను నిర్ణీత సమయంలో మరియు నిర్ణీత రీతిలో, ఈ కింది విధంగా మరియు/లేదా అమలుపరిచిన లేదా దీనికి అనుగుణంగా రాసిన ఏదైనా ఇతర డాక్యుమెంటు యొక్క నిబంధనల ప్రకారంగా అయినా చెల్లించడంలో విఫలంకావడం;

(b) సాధారణ డిఫాల్ట్:

ఈ ఒప్పందంలో గల ఏదైనా రిప్రజెంటేషన్ లేదా వారంటీతో సహా ఈ ఒప్పందం లేదా రుణం లేదా ఏదైనా నిబంధన, షరతు, ప్రొవిజన్ కింద తన బాధ్యతలు లేదా వాగ్దానాలను రుణగ్రహీతలు ఉల్లంఘించడం లేదా పాటించకపోవడం;

(c) తప్పుగా సమర్పించుట:

ఈ ఒప్పందానికి అనుగుణంగా లేదా ఏదైనా నోటీసు, సర్టిఫికెట్ లేదా స్టేట్‌మెంట్ లేదా ఇక్కడ ప్రస్తావించిన ఇతర రాతపూర్వకంగా లేదా ఇక్కడ డెలివర్‌చేసిన దానిలో రుణగ్రహీతలు చేసిన లేదా చేసినట్లుగా భావించిన లేదా తిరిగిచేసిన రిప్రజెంటేషన్ లేదా వారంటీ లేదా హామీ లేదా ఒడంబడిక ఏదైనా భౌతిక విషయపరంగా తప్పుగా ఉంటే లేదా తప్పుదోవపట్టించిననట్లుగా నిరూపణ అయితే;

(d) క్రాస్ డిఫాల్ట్:

రుణగ్రహీతలకు మరియు ఎఫ్ఐసిసిఎల్‌కి మధ్య కుదిరిన ఏదైనా ఇతర ఒప్పందం లేదా ఇతర రైటింగ్ కింద, లేదా రుణగ్రహీతల యొక్క అప్పు విషయంలో ఏదైనా ఇతర ఒప్పందం లేదా రైటింగ్ కింద, లేదా ఏదైనా ఒడంబడిక, నిబంధన లేదా దాని కింద అండర్‌టేకింగ్ పనితీరులో, లేదా బకాయివున్నప్పుడు రుణగ్రహీతల యొక్క ఏదైనా అప్పు చెల్లించకపోవడం లేదా బకాయివున్న ఏదైనా అప్పును మరియు బకాయిగా మారే తేదీకి ముందు చెల్లించవలసివున్న అప్పును ప్రకటించడానికి రుణగ్రహీతల యొక్క ఎవరైనా క్రెడిటార్ హక్కు కలిగివుండటం లేదా ఇచ్చిన ఏదైనా గ్యారంటీ లేదా ఇండెమ్నిటి లేదా రుణగ్రహీతలు కుదుర్చుకున్న ఇతర సపోర్టు ఒప్పందం బకాయివున్నప్పుడు లేదా అడిగినప్పుడు హానర్ చేయకపోవడం ద్వారా తన బాధ్యతలను నిర్వర్తించడంలో రుణగ్రహీతలు డిఫాల్ట్ కావడం;

(e) అప్పులు చెల్లించలేకపోవడం:

బకాయివున్నప్పుడు సాధారణంగా రుణగ్రహీతలు అప్పులు చెల్లించలేకపోవడం మరియు ఆర్థిక ఇబ్బందుల వల్ల లేదా దీనికి సంబంధించిన ఏదైనా ఒప్పందం (ఎలా వివరించినప్పటికీ) అప్పుకు సంబంధించి ఏదైనా డిఫాల్ట్, డిఫాల్ట్ సంఘటనలు లేదా సంభావ్య డిఫాల్ట్ సంఘటనలు దృష్ట్యా ఏదైనా అప్పు చేసే ఉద్దేశంతో సాధారణ పునర్‌సర్దుబాటు లేదా రీషెడ్యూలింగ్ దృష్టితో తన రుణదాతల్లో ఒకరు లేదా ఎక్కువ మందితో సంప్రదింపులు ప్రారంభించడం, మరియు/లేదా తన రుణదాతలతో ప్రయోజనం లేదా కంపోజిషన్ కోసం సాధారణ ఎసైన్‌మెంట్ చేయడం లేదా ఏదైనా అప్పును చెల్లించవలసిందిగా ఆదేశాలివ్వడం లేదా స్వీకరించడం మరియు బకాయివున్నప్పుడు ఇలాంటి అప్పు తీర్చకపోవడం (అయితే ఏదైనా అప్పుకు ఈ ఉప–క్లాజులోని ఏదైనా రిఫరెన్స్‌ని సందేహించడాన్ని నివారించడం చట్టబద్ధ వివాదంగా ఉన్న అప్పు ఏదీ కలిసివుండకూడదు మరియు ఈ విషయంలో ఇలాంటి అప్పు చెల్లించవలసిందిగా రుణగ్రహీతలపై కోర్టు ఉత్తర్వు ఏదీ ఉండకపోతేనే;

(f) డిక్రిటల్ సొమ్మును చెల్లించకపోవుట:

రుణగ్రహీతలపై ఉన్న ఏదైనా కోర్టు ఉత్తర్వు లేదా డిక్రీ లేదా తీర్పు మేరకు ఉన్న ఏదైనా మొత్తాన్ని చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలంకావడం;

(g) నిర్వహణ లేదా జప్తు చేయుట:

రుణగ్రహీతల యొక్క స్థిరాస్తి, అండర్‌టేకింగ్ లేదా ఆస్తులన్నిటిపై లేదా కొన్నిటిపై ఏదైనా నిర్వహణ లేదా జప్తు లేదా ఎవరైనా అధికారి స్వాధీనం చేసుకోవడం లేదా రుణగ్రహీతల యొక్క స్థిరాస్తి, అండర్‌టేకింగ్ లేదా ఆస్తుల అన్నిటిపై లేదా కొన్నిటిపై ఏదైనా రుణభారం అమలుచేయదగినదిగా మారడం;

(h) వ్యాపారం మూసివేయుట:

రుణగ్రహీతలు ఆ తేదీ నాటికి తాము చేస్తున్న వ్యాపారాన్ని మూసివేయడం లేదా మూసివేస్తామని బెదిరించడం;

(i)దివాళాతీయడం:

రుణగ్రహీతలు న్యాయనిర్ణయం చేయబడితే లేదా ఇన్‌సాల్వెంట్, దివాళాతీసినట్లుగా కనుగొంటే (2) రుణగ్రహీతలను వైండ్‌అప్ చేయడం లేదా రద్దుచేయడం లేదా (3) రుణగ్రహీతల కోసం లేదా వాళ్ళ అండర్‌టేకింగ్, ఆస్తులు మరియు స్థిరాస్తులన్నిటి కోసం లేదా కొన్నిటి కొసం లిక్విడేటర్, అడ్మినిస్ట్రేటర్, ట్రస్టీ లేదా రిసీవర్ లేదా ఇలాంటి అధికారి లేదా సంస్థ నియామకం కోసం రుణగ్రహీతలు ఏదైనా చర్య లేదా న్యాయపరమైన చర్య లేదా ప్రొసీడింగ్స్‌ని ప్రారంభించడం లేదా ఇతర చర్యలు తీసుకోవడం;

(j) తప్పనిసరి ఎక్విజిషన్:

రుణగ్రహీతల యొక్క అండర్‌టేకింగ్స్, ఆస్తులు లేదా స్థిరాస్తులన్నీ లేదా కొన్ని లేదా ఇక్కడ దీనికి గల ప్రయోజనాలను ప్రభుత్వ అథారిటి లేదా ఏదైనా ఇతర సంస్థ సీజ్ చేయడం, జాతీయంచేయడం, సంపత్తి హరించుట లేదా తప్పనిసరిగా సమీకరించుట;

(k) నిరాకరణ:

రుణగ్రహీతలు ఈ ఒప్పందాన్ని నిరాకరించడం లేదా ఈ ఒప్పందాన్ని నిరాకరించడానికి ఏదైనా చర్య తీసుకోవడం మరియు ఉద్దేశం ఉన్నట్లుగా సాక్ష్యాధారాలు ఉండటం

(l) యాజమాన్యం/మేనేజ్‌మెంట్‌లో మార్పు:

ఎఫ్ఐసిసిఎల్ యొక్క ప్రయోజనాలకు భంగం కలిగిస్తుందని ఎఫ్ఐసిసిఎల్  భావించేలా రుణగ్రహీతల యొక్క యాజమాన్యం/మేనేజ్‌మెంట్‌లో మార్పు చేయడం;

(m). భౌతిక ప్రతికూల మార్పు:

ఎఫ్ఐసిసిఎల్ యొక్క స్వీయ అభిప్రాయంలో రుణగ్రహీతల యొక్క వ్యాపార లేదా ఆర్థిక ఇతర స్థితి లేదా కార్యకలాపాల్లో లేదా ఎఫ్ఐసిసిఎల్ యొక్క ప్రయోజనాలకు భంగం కలిగిస్తుందని ఎఫ్ఐసిసిఎల్ స్వీయ అభిప్రాయంలో రుణగ్రహీతల యొక్క కార్యకలపాలు లేదా వృద్ధిఅవకాశాల్లో ఏదైనా భౌతికమ్మైన ప్రతికూల మార్పు లేదా ఎఫ్ఐసిసిఎల్ అభిప్రాయంలో రుణగ్రహీతల యొక్క ఆర్థిక స్థితిని మరియు/లేదా ఈ ఒప్పందం కింద మరియు/లేదా ఇతరత్రా రుణానికి సంబంధించి మరియు ఈ ఒప్పందం మరియు/లేదా రుణం యొక్క ఏవైనా నిబంధనలను పాటించగల రుణగ్రహీతల సామర్థ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేసేలా ఏదైనా సంఘటన లేదా స్థితి కలగడం, కానీ వీటికే పరిమితం కాదు;

(n).సెక్యూరిటి తరుగుదల:

రుణానికి సెక్యూరిటీగా ఉంచిన ఆస్తి యొక్క విలువ కనుక మరింతగా సెక్యూరిటి కల్పించవలసిన అవసరం ఉందనే అభిప్రాయం ఎఫ్ఐసిసిఎల్‌కి కలిగేలా తగ్గడం మరియు ఇలాంటి మరింత సెక్యూరిటీని కల్పించకపోవడం.

(o) స్థిరాస్తి విక్రయం/డిస్పోజల్:

స్థిరాస్తిని లేదా దానిలో కొంత భాగాన్ని అద్దెకు, లీజుకు ఇవ్వడం, విక్రయించడం, డిస్పోజ్ చేయడం, చార్జ్ చేయడం, రుణ భారం కల్పించడం లేదా ఏదో విధంగా అన్యాక్రాంతం చేయడం.

ఎఫ్ఐసిసిఎల్ తరపున

రుణగ్రహీత　　　　సహ-రుణగ్రహీత　　　　అధీకృత సంతకందార

౧

(p) తదుపరి డిఫాల్ట్ సంఘటనలు:

(1) రుణాన్ని లేదా దానిలో కొంత భాగాన్ని రుణగ్రహీతలు దుర్వినియోగంచేయడం, లేదా రుణాన్ని లేదా దానిలో కొంత భాగాన్ని ఎఫ్ఐసిసిఎల్ మంజూరు చేసిన ఉద్దేశానికి కాకుండా వేరొక పని దేనికైనా ఉపయోగించడం;

(2) ఈ ఒప్పందానికి సాక్ష్యంగా లేదా ఈ కింద లేదా రుణానికి సంబంధించిన తన బాధ్యతలను రుణగ్రహీతల పనితీరు ద్వారా అమలు, డెలివరి, వ్యాలిడిటి, ఎన్‌ఫోర్సబిలిటి లేదా అడ్మిజిబిలిటికి సంబంధించి రుణగ్రహీతలు చేయవలసిన ఏదైనా సమ్మతి, అధీకృతం, ఆమోదం లేదా అలాంటిది, లేదా ప్రభుత్వానికి, శాసనబద్ధ లేదా రెగ్యులేటరి అథారిటికి లైసెన్స్ లేదా చేసిన రిజిస్ట్రేషన్ లేదా ప్రకటనను ఎఫ్ఐసిసిఎల్‌కి ఆమోదయోగ్యంకాని విధంగా సవరించడం లేదా మంజూరు చేయకపోవడం లేదా వెనక్కి తీసుకోకపోవడం లేదా రద్దుచేయడం లేదా గడువు ముగియడం మరియు నవీకరించకపోవడం లేదా సంపూర్ణంగా అమలులో లేకుండా పోవడం.

(3) ఎఫ్ఐసిసిఎల్‌కి పూర్తి విచక్షణ ఉన్నప్పుడల్లా బకాయివున్న మొత్తాలను చెల్లించడం లేదని నిశ్చితాభిప్రాయం ఉండటం;

(4) ముందుగా రాతపూర్వకంగా ఎఫ్ఐసిసిఎల్ నుంచి అనుమతి తీసుకోకుండా స్థిరాస్తులకు ఏదైనా చార్జ్, ధారణాధికారం, ఎన్‌కమ్‌బ్రెన్స్ మరియు/లేదా బదిలీ, విక్రయం లేదా డిస్పోజింగ్ కల్పించుట;

(5) ఏదైనా అథారిటి ఏదైనా స్థిరాస్తిని జప్తుచేయడం, ఎటాచ్‌చేయడం లేదా కస్టడీలోకి తీసుకోవడం లేదా ఏవైనా న్యాయపరమ్మైన చర్యలకు కారణమవ్వడం;

(6) ఎఫ్ఐసిసిఎల్ లేదా దాని అధికారులు, ఆడిటర్లు, సాంకేతిక నిపుణులు, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్, వాల్యూయర్స్ లేదా ఈ పని కోసం ఎఫ్ఐసిసిఎల్ అనుమతించిన ఎవరైనా వ్యకి తనిఖీ లేదా నిర్ధారణ లేదా విలువకట్టడం చేసేందుకు ఆస్తిని అనుమతించడంలో రుణగ్రహీతలు విఫలంకావడం;

(7) ఒప్పందంలోని నియమ నిబంధనలకు అనుగుణంగా లేదా ఎఫ్ఐసిసిఎల్ డిమాండు చేసినప్పుడు పోస్టుడేటెడ్ చెక్కులు ఇవ్వడంలో రుణగ్రహీతలు విఫలంకావడం;

(8) ఎవరైనా గ్యారంటారు సమర్పించిన గ్యారంటీలో ఏదైనా లోపం/దుర్బలత్వం ఉండి ఇది గ్యారంటీని (వర్తించిన చోట) ప్రభావరహితంగా/అమలు కాకుండా చేయడం;

(9) రుణగ్రహీతలు లేదా ఒకరి కంటే ఎక్కువమంది రుణగ్రహీతలకు ఇచ్చిన చోట రుణగ్రహీతలు చనిపోవడం;

(10) రుణగ్రహీతలు ఏదైనా సివిల్ వివాదం లేదా క్రిమినల్ నేరంలో ఇరుక్కోవడం;

(11) ఎఫ్ఐసిసిఎల్‌కి అవసరమ్మైన ఏదైనా సమాచారం/డాక్యుమెంటు సమర్పించడంలో రుణగ్రహీతలు విఫలంకావడం

**ఆర్టికల్ 9**

**ఎఫ్ఐసిసిఎల్ పరిష్కారాలు**

9.1 పైన తెలియజేసినట్లుగా డిఫాల్ట్ సంఘటనలు జరిగిన వెంటనే, ఇక్కడ ఇవ్వబడిన దేనికైనా విరుద్ధంగా ఉన్నదానితో నిమిత్తం లేకుండా, ఈ కింది వాటిల్లో ఏదైనా ఒకటి లేదా ఎక్కువ వాటిని తన విశేషాధికారంతో చేయడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది:

(i) రుణాన్ని అందుబాటులో ఉంచడానికి లేదా ఉంచడాన్ని కొనసాగించాలన్న తన ఉత్తరదాయిత్వాన్ని రద్దు చేస్తున్నట్లుగా ఎఫ్ఐసిసిఎల్ ప్రకటించడానికి; మరియు/లేదా

(ii) రుణం మరియు ప్రాప్తించిన వడ్డీ మరియు ఈ ఒప్పందం మరియు రుణం కింద ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మరియు బకాయివున్న ఇతర మొత్తాలు వెంటనే బకాయిగా మారతాయి మరియు రుణగ్రహీతలు ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించాలి మరియు ఇకపై నోటీసు లేదా ఏ రకమ్మైన ఇతర న్యాయపరమ్మైన లాంఛనాలతో నిమిత్తం లేకుండా రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుంచి 7 (ఏడు) రోజుల లోపు రుణ ఒప్పందం కింద చెల్లించవలసిన వాటన్నిటినీ నోటీసు నిబంధనల ప్రకారం చెల్లించాలి; మరియు/లేదా

(iii) ఎఫ్ఐసిసిఎల్ పేరుతో కల్పించిన సెక్యూరిటీని అమలుచేయడం మరియు దావా, ఈక్విటీ, లేదా చట్టపరమ్మైన చర్య వల్ల లేదా రెండిటి వల్ల, లేదా ఇతరత్రా, ఈ ఒప్పందంలో గల ఏదైనా ఒడంబడిక, షరతు లేదా నిబంధన యొక్క నిర్దిష్టమ్మైన పనితీరు కోసమ్మైనప్పటికీ లేదా ఈ ఒప్పందంలోని ఏవైనా నియమ నిబంధనల ఉల్లంఘనపై ఇంజంక్షన్ కోసం లేదా ఈ ఒప్పందంలో మంజూరు చేసిన ఏదైనా పవర్ లేదా హక్కును వినియోగించుకునేందుకు సహాయకారిగాతో సహా, చట్టపరంగా అనుమతించిన ఏదైనా హక్కు, పవర్ లేదా పరిష్కారం వినియోగించుకోవడం; మరియు/లేదా

(iv) రుణాన్ని లేదా దానిలో కొంత మొత్తాన్ని గడువు ముగింపు తేదీ లోగా తిరిగిచెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమైతే మరియు ఇలాంటి డిఫాల్ట్ పదిహేను (15) రోజులు కొనసాగితే, రుణగ్రహీతలకు ఏడు (7) రోజుల నోటీసు ఇవ్వడం ద్వారా రుణం మొత్తాన్ని అసలు వడ్డీ, వ్యయాలు, చార్జీలు, ఖర్చులు మరియు ఒప్పందం కింద బకాయివున్న ఏదైనా ఇతర మొత్తాన్ని రీకాల్ చేయడానికి  ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది. ఎఫ్ఐసిసిఎల్‌కి బకాయివున్న మొత్తాన్ని తిరిగిచెల్లించడంలో రుణగ్రహీత విఫలమైతే, సదరు స్థిరాస్తిని అన్ని అంశాల్లోనూ సొంత రిస్కుతో మరియు ఖర్చుతో రుణగ్రహీతలు డిస్పోజ్ చేసినంత సంపూర్ణంగా మరియు ప్రభావవంతంగా అవసరమ్మైన చర్యలన్నిటినీ తీసుకునేందుకు ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది మరియు  రుణగ్రహీతలకు మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే ఇకపై ఏ సమయంలోనైనా స్థిరాస్తిలోకి ప్రవేశించి దాన్ని స్వాధీనం చేసుకునేందుకు లేదా రికవర్ చేసుకునేందుకు మరియు అవసరమ్మైతే తాళం పగులగొట్టడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి చట్టబద్ధత ఉండాలి మరియు రుణగ్రహీతలు చేసినట్లుగానే సంపూర్ణంగా మరియు సమర్థవంతంగా

పనులు చేసే అధికారంతో సదరు ఆస్తిని రికవర్ చేసేందుకు ఎవరైనా అధికారిని లేదా వ్యక్తిని నియమించడానికి లేదా సదరు ఆస్తిని లీజుకు/లైసెన్స్‌కి ఇవ్వడానికి మరియు సదరు ఆస్తిని వేలం ద్వారా లేదా ప్రైవేటు కాంట్రాక్టు ద్వారా విక్రయించడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉండాలి. సదరు ఆస్తిని రుణగ్రహీతల యొక్క రిస్కుతో మరియు వ్యయంతో విక్రయించడానికి మరియు ఎలాంటి జవాబుదారీగా ఉండవలసిన పని లేకుండా ఆస్తి విలువ తగ్గించడానికి లేదా ఏదైనా కాంట్రాక్టును మార్చడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉండాలి. అలాగే ఈ అధికారాలను వినియోగించడం వల్ల కలిగే ఏదైనా నష్టానికి బాధ్యత లేకుండా ఉండాలి మరియు ఎఫ్ఐసిసిఎల్ లేదా రిసీవర్ సబబని భావించిన విధంగా సదరు ఆస్తిని విక్రయించడానికి అవసరమైన చర్యలన్నిటినీ తీసుకోవడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉండాలి. ఎఫ్ఐసిసిఎల్ చేసిన ఏదైనా విక్రయం లేదా ఇతర డిస్పొజిషన్ విషయంలో రుణగ్రహీతలు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తంచేయకూడదు లేదా హైపొథికేటెడ్ ఆస్తుల విక్రయానికి ఎఫ్ఐసిసిఎల్ లేదా రిసీవర్ నియమించిన ఎవరైనా బ్రోకర్ లేదా వేలందారు లేదా ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ డిఫాల్ట్ కావడ వల్ల కలిగిన ఏదైనా నష్టానికి ఎఫ్ఐసిసిఎల్ బాధ్యురాలు కాదు. ఇలాంటి విక్రయం ద్వారా లభించిన నికర మొత్తం కనుక సెక్యూరిటీగా ఉంచిన మొత్తం చెల్లించడానికి సరిపోకపోతే, తన చేతుల్లో ఉన్న డబ్బును రుణగ్రహీతల నుంచి రావలసిన బ్యాలెన్స్‌ని రాబట్టుకోవడానికి వినియోగించుకునేందుకు ఎఫ్ఐసిసిఎల్‌కి స్వేచ్ఛ ఉండాలి మరియు ఒకవేళ ఇంకా రుణగ్రహీతల నుంచి బకాయి రావలసివుంటే ఆ మొత్తాన్ని వెంటనే ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించాలి, అయితే రుణగ్రహీతలపై ఎఫ్ఐసిసిఎల్‌కి గల హక్కులు లేదా పరిష్కారాలను ప్రభావితం చేయకుండా ఉండాలి;

(v)ఒకవేళ ఎఫ్ఐసిసిఎల్‌కి రావలసిన మొత్తాన్ని సంపూర్ణంగా రాబట్టుకున్న తరువాత ఏదైనా మిగులు మొత్తం దాని వద్ద ఉంటే, ఆ మొత్తాన్ని అట్టిపెట్టుకోవడానికి మరియు రుణగ్రహీతలకు చెందిన ఏదైనా డబ్బుతో పాటు తాత్కాలికంగా ఎఫ్ఐసిసిఎల్ వద్ద లేదా ఏదైనా అకౌంట్‌లో ఉంచడానికి, ఎఫ్ఐసిసిఎల్‌కి రుణగ్రహీతల నుంచి రుణాలు, డిస్కౌంటెడ్ బిల్లులు, లెటర్ ఆఫ్ క్రెడిట్, గ్యారంటీలు లేదా చార్జీలు లేదా ఏవైనా ఇతర అప్పులు లేదా బిల్లులు, నోట్స్, క్రెడిట్‌లు మరియు ఇతర ఉత్తరదాయిత్వాలు లేదా ఇతర డిమాండ్లుతో సహా లయబిలిటి కింద రుణగ్రహీతల్లో ఒక్కరి నుంచైనా లేదా అనేక మందితో కలిపి అయినా వడ్డీతో సహా రావలసిన ఏవైనా ఇతర చట్టబద్ధ లేదా సమాన మొత్తాలను లిక్విడేషన్ చేయడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి చట్టబద్ధత ఉండాలి

| రుణగ్రహీత | సహ-రుణగ్రహీత | ఎఫ్ఐసిసిఎల్ తరఫున అధీకృత సంతకందారు |
|---|---|---|

## ఆర్టికల్ 10
## క్రాస్ కొల్లేటరల్

ఈ ఒప్పందం కింద రుణగ్రహీతలు రుణాన్ని తిరిగిచెల్లించినప్పటికీ, ఎఫ్ఐసిసిఎల్ నుంచి వాళ్ళు పొందిన ఏదైనా ఇతర రుణం చెల్లించవలసివుంటే, రుణగ్రహీతల ఈ ఒప్పంద కింద ఉంచిన సెక్యూరిటీని విడుదల చేయవలసిన బాధ్యత ఎఫ్ఐసిసిఎల్‌కి లేదని రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు మరియు ఇలాంటి చెల్లించవలసివున్న ఆర్థిక సదుపాయాన్ని కవర్ చేసేందుకు సెక్యూరిటీని పొడిగించడానికి రుణగ్రహీతలు ఇందుమూలంగా ఎఫ్ఐసిసిఎల్‌కి అధీకృతం ఇస్తున్నారు. అలాగే, ఈ ఒప్పందం కింద రుణగ్రహీతలు చెల్లించవలసివున్న బాకీ ఏదైనా ఉంటే, ఎఫ్ఐసిసిఎల్ నుంచి రుణగ్రహీతలు పొందిన ఏదైనా ఇతర ఆర్థిక సదుపాయానికి ఉంచిన సెక్యూరిటీని విడుదల చేయవలసిన బాధ్యత ఎఫ్ఐసిసిఎల్‌కి లేదు మరియు ఈ ఒప్పందం కింద బకాయివున్న సొమ్మును కవర్ చేసుకునేందుకు ఇలాంటి సెక్యూరిటీని పొడిగిస్తామని రుణగ్రహీతలు వాగ్దానం చేస్తున్నారు.

## ఆర్టికల్ 11
## ఒప్పందం పునరుద్ధరణ

స్థిరాస్తిని ఎఫ్ఐసిసిఎల్ తీసుకుంటే, ఒప్పందాన్ని పునరుద్ధరించవలసిందిగా రుణగ్రహీతలు ఎఫ్ఐసిసిఎల్‌ని అభ్యర్థించవచ్చు మరియు స్థిరాస్తిని ఎక్కడ ఉన్నది అక్కడ ఉన్నట్లుగా మళ్ళీడెలివర్ చేయవలసిందిగా దరఖాస్తు చేయవచ్చు మరియు ఇలాంటి అభ్యర్థనను ఎఫ్ఐసిసిఎల్ తన విశేషాధికారం మేరకు మరియు ఉపయుక్తమని భావించిన నియమ నిబంధనలపై మరియు చెల్లింపు జాప్యం వడ్డీ, న్యాయమైన మరియు ఇతర వ్యయాలు, ఖర్చులతో సహా ఇఎంఐ/వాయిదాలు సంపూర్ణంగా తిరిగిపొందిన తరువాత తరువాత మాత్రమే పరిశీలించవచ్చు. ఒప్పందాన్ని పునరుద్ధరించకూడదన్న ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయం అంతిమం మరియు రుణగ్రహీతలు దీనికి కట్టుబడివుండాలి మరియు కోర్టులో సవాలు చేయకూడదు.

## ఆర్టికల్ 12
## సబార్డినేట్ డెట్

తమ స్నేహితులు మరియు బంధువులు లేదా వాళ్ళలో ఎవరైనా ఇచ్చిన అన్ని రుణాలు, అడ్వాన్స్‌లు, ఇతర డబ్బును ఇందుమూలంగా మంజూరుచేసిన రుణంతో పోల్చుకుంటే సబార్డినేట్ డెట్‌గా ఉంటుందని మరియు ఇలా పరిగణించబడుతుందని రుణగ్రహీతలు ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు, ప్రకటిస్తున్నారు మరియు ధృవీకరిస్తున్నారు. రుణం మరియు ఈ ఒప్పందం అనుసారం ఎఫ్ఐసిసిఎల్‌కి బకాయివున్న మొత్తాన్ని పూర్తిగా చెల్లించేంత వరకు ఇలాంటి రుణాలు మరియు అడ్వాన్స్‌లు వేటినీ పూర్తిగా లేదా పాక్షికంగా లేదా దానిపై వడ్డీ దేనినీ తిరిగిచెల్లించబోమని కూడా రుణగ్రహీతలు ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు.

## ఆర్టికల్ 13
## రుణగ్రహీతలు అంగీకరించవలసిన ఎఫ్ఐసిసిఎల్ యొక్క స్టేట్‌మెంట్‌లు

రుణానికి సంబంధించి రుణగ్రహీతల నుంచి బకాయివున్నట్లుగా ఎఫ్ఐసిసిఎల్ క్లెయిమ్ చేసిన మొత్తం ఏదైనా, ఎఫ్ఐసిసిఎల్ యొక్క ఖాతా పుస్తకాల నుంచి తయారుచేసిన అకౌంట్ స్టేట్‌మెంట్, దీనికి సపోర్టుగా ఏదైనా ఓచర్, డాక్యుమెంట్లు లేదా ఏవైనా పేపర్లు సమర్పించడంతో నిమిత్తం లేకుండా, ఖచ్చితత్వానికి విస్పష్టమైన ధృవీకరణగా రుణగ్రహీతలు ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు. ఇక్కడ ఉన్నది ఏదీ, రుణగ్రహీతలు చెల్లించవలసిన మరియు బకాయివున్న వడ్డీ లెక్కింపులో ఏదైనా సిబ్బంది లేదా గణాంక దోషం ఉంటే, ఇక్కడ ఉన్న ఏదీ ఎఫ్ఐసిసిఎల్ యొక్క ప్రయోజనాలకు లేదా హక్కులకు భంగం కలిగించకూడదు. వడ్డీ విషయంలో ఏదైనా వివాదం ఉంటే ఎఫ్ఐసిసిఎల్‌కి బకాయివున్న ఇఎంఐని నిలిపివేయడానికి రుణగ్రహీతలకు హక్కు ఉండదు.

## ఆర్టికల్ 14
## విడిపించుట మరియు ధారణాధికారం

14.1 ఎఫ్ఐసిసిఎల్ హక్కులు వేటికీ భంగం కలగకుండా, ఎఫ్ఐసిసిఎల్ వద్ద రుణగ్రహీతలకు గల అకౌంట్‌లలో క్రెడిట్‌గా ఉన్న డబ్బు మొత్తాన్ని విడిపించుకునేందుకు ఎఫ్ఐసిసిఎల్‌కి సర్వోన్నత అధికారం ఉంది. ఎఫ్ఐసిసిఎల్ వద్ద గల రుణగ్రహీతల ఖాతాను డెబిట్ చేయడానికి రుణగ్రహీతలు ఎఫ్ఐసిసిఎల్‌కి అధీకృతం ఇస్తున్నారు. ఈ ఒప్పందం కింద మరియు ఎఫ్ఐసిసిఎల్‌తో కుదుర్చుకున్న ఏదైనా ఇతర ఒప్పందం కింద ఎఫ్ఐసిసిఎల్‌కి రుణగ్రహీతలు చెల్లించవలసివున్న అసలు లేదా వడ్డీ లేదా ఇతరత్రా బకాయివున్న మొత్తం కింద ఈ సొమ్మును డెబిట్ చేయవచ్చు.

14.2 చట్ట ప్రకారం లేదా ఇతరత్రా విడిపించుకునేందుకు ఎఫ్ఐసిసిఎల్ కి గల సాధారణ లేదా ప్రత్యేక ధారణాధికారాన్ని లేదా హక్కుకు లేదా రుణగ్రహీతల యొక్క ఏవైనా ప్రస్తుత లేదా భవిష్యత్తు సెక్యూరిటీ, గ్యారంటీ, ఉత్తరదాయిత్వాలతో సహా ఎఫ్ఐసిసిఎల్‌కి గల ఏవైనా హక్కులు లేదా పరిష్కారాలకు దీనిలో ఇవ్వబడిన ఏదీ భంగం కలిగించదు లేదా ప్రతికూలంగా ప్రభావం చూపదు.

14.3 ఎఫ్ఐసిసిఎల్‌కి గల ఏదైనా ఇతర హక్కు లేదా ధారణాధికారానికి భంగం కలగకుండా, రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వకుండానే మరియు ఏసమయంలోనైనా ఎఫ్ఐసిసిఎల్ వద్ద గల రుణగ్రహీతల అకౌంట్‌లను (ఏవైనా ఫిక్స్‌డ్ డిపాజిట్‌లతో సహా) మరియు అందులో ఉన్న క్రెడిట్‌లను మరియు అప్పులను కలపడానికి లేదా ఏకీకరించడానికి మరియు ఒకటి లేదా ఎక్కువ అకౌంట్‌ల్లో ఉన్న మొత్తాన్ని ఎఫ్ఐసిసిఎల్‌కి రుణగ్రహీతలు చెల్లించవలసిన అప్పులను విడిపించడానికి లేదా బదిలీచేయడానికి కూడా ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉందని రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు, ఇలాంటి అప్పులు వాస్తవమైనవి, లేదా తాత్కాలికమైనవి, ప్రాథమికమైనవి లేదా కొల్లేటరల్ అయినా.

## ఆర్టికల్ 15
## ఇండెమ్నిటి

డిఫాల్ట్ సంఘటన లేదా లాచెస్ లేదా రుణగ్రహీతల యొక్క ఒమిషన్ మరియు కమిషన్ చర్యలు, లేదా రుణం, ఆస్తి లేదా ఇక్కడ ఇవ్వబడిన ఏవైనా నిబంధనల పర్యవసానంగా కలిగినట్లుగా ఎఫ్ఐసిసిఎల్ సర్టిఫై చేసిన ఏవైనా నష్టాలు, వ్యయాలు, చార్జీలు లేదా ఖర్చులు లేదా అవుట్‌గోయింగ్స్‌ని, ఎఫ్ఐసిసిఎల్ యొక్క ఏవైనా ఇతర హక్కులకు భంగం కలగకుండా, ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లిస్తామని మరియు రీయింబర్స్ చేస్తామని మరియు ఎఫ్ఐసిసిఎల్‌కి హాని లేకుండా నష్టపూర్తి చేస్తామని రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు.

## ఆర్టికల్ 16
## పోర్టుఫోలియో/సెక్యూరిటైజేషన్ కేటాయింపు/బదిలీ

రుణగ్రహీతల సమ్మతిని కోరకుండానే, రుణగ్రహీతలకు మరింతగా రిఫరెన్స్ లేదా వర్తమానం లేదా నోటీసు ఇవ్వకుండానే ఎఫ్ఐసిసిఎల్ యొక్క ఎవరైనా మూడవ పక్షానికి రుణగ్రహీతలు చెల్లించవలసివున్న బకాయిలు కొన్ని లేదా అన్నిటినీ ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయించినట్లుగా (కొనుగోలుదారు, నియుక్తుని లేదా ట్రాన్స్‌ఫరీ తరపున రుణగ్రహీతలపై చర్యలు తీసుకునేందుకు తన అధికారాన్ని నిలబెట్టేందుకు తనకు గల హక్కును కలిగివుంటూనే ఎఫ్ఐసిసిఎల్ సముచితమని భావించినదానితో సహా) నిబంధనలపై మరియు విధానంలో పూర్తిగా లేదా పాక్షికంగా విక్రయించేందుకు, కేటాయించేందుకు లేదా ఇతరత్రా బదిలీచేసేందుకు ఎఫ్ఐసిసిఎల్‌కి పూర్తి హక్కు లేదా పూర్తి అధికారం మరియు అథారిటీ ఉందని రుణగ్రహీతలు స్పష్టంగా గుర్తించారు మరియు అంగీకరించారు. ఇలాంటి చర్య మరియు ఏదైనా ఇలాంటి విక్రయం, ఎసైన్‌మెంట్ లేదా బదిలీ కోసం తృతీయ పక్షాన్ని ప్రత్యేకంగా క్రెడిటార్‌గా లేదా ఎఫ్ఐసిసిఎల్‌తో జాయింట్ క్రెడిటార్‌గా లేదా ఎవరైనా ఇతర వ్యక్తిని రుణగ్రహీతలు అంగీకరించాలి. ఈ విషయంలో అయిన ఏవైనా ఖర్చులు, ఇలాంటి హక్కుల విక్రయం, ఎసైన్‌మెంట్ లేదా ట్రాన్స్‌ఫర్ అయినా మరియు అవుట్‌స్టాండింగ్ మరియు బకాయిల రికవరీ, రుణగ్రహీతల అకౌంట్‌కి ఉంటుంది. ఎఫ్ఐసిసిఎల్ నుంచి రాతపూర్వక అనుమతితో మినహా, ఈ కింది విధంగా రుణగ్రహీతల యొక్క ఏవైనా హక్కులు, డ్యూటీలు లేదా ఉత్తరదాయిత్వాలను లేదా ఈ ఒప్పందాన్ని రుణగ్రహీత కేటాయించకూడదు.

| రుణగ్రహీత | సహ- రుణగ్రహీత | ఎఫ్ఐసిసిఎల్ తరపున<br>అధీకృత సంతకందారు |
|---|---|---|

## ఆర్టికల్ 17
## సర్వీసు ప్రొవైడర్

ఎఫ్ఐసిసిఎల్ యొక్క ఏవైనా హక్కులకు, రుణాన్ని మరియు దాని వినియోగాన్ని మరియు రుణగ్రహీతల యొక్క ఉత్తరదాయిత్వాలను మరియు దాని నిబంధనలను రుణగ్రహీతలు అనువర్తించడం లేదా ఎఫ్ఐసిసిఎల్‌కి బకాయివున్న మొత్తాలను రికవర్ చేసేందుకు మరియు ఎఫ్ఐసిసిఎల్ ఎప్పటికప్పుడు నియమించిన ఇతర వ్యక్తి ద్వారా (కంపెనీ లేదా కార్పొరేట్ సంస్థతో సహా) నిర్వహించడానికి గల హక్కులకు భంగం కలగకుండా మరియు ఎఫ్ఐసిసిఎల్ నియమించిన ఇలాంటి వ్యక్తి ఎవరితోనైనా అన్ని డాక్యుమెంట్లను, అకౌంట్ల స్టేట్‌మెంట్లను మరియు రుణగ్రహీతలకు/రుణానికి సంబంధించిన ఇతర సమాచారాన్ని పంచుకోవడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి ఎల్లవేళలా హక్కు ఉందని రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు. ఇంకా, ఇలాంటి కార్యకలాపాలను స్వయంగా లేదా తన అధికారులు లేదా సర్వెంట్ల ద్వారా చేయడానికి తనకు గల హక్కులకు భంగం కలగకుండా ఎఫ్ఐసిసిఎల్ చేయవచ్చని, ఎఫ్ఐసిసిఎల్ కోరుకున్న ఒకటి లేదా ఎక్కువ మంది పక్షాలను నియమించడానికి మరియు తన తరపున బకాయిలను వసూలు చేసేందుకు, రుణగ్రహీతల ఇళ్ళను లేదా కార్యాలయాలను సందర్శించేందుకు, బకాయివున్న మొత్తాలను పొందేందుకు మరియు అన్ని చర్యలు, ఒప్పందాలు, విషయాలు మరియు పనులు చేసేందుకు వీళ్ళకు అధికారం అప్పగించేందుకు మరియు వీళ్ళు సముచితమని భావించిన పనులు చేయడానికి, మరియు ఇలాంటి ఉద్దేశాలకు మూడవ పక్షం పరిగణించిన విధంగా చట్టబద్ధ చర్యలన్నిటినీ చేయడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి పరిపూర్ణమైన హక్కు, అధికారం మరియు అథారిటీ ఉన్నాయని రుణగ్రహీతలు అంగీకరించారు.

## ఆర్టికల్ 18
## టెర్మినేషన్

ఈ ఒప్పందంలో ఉన్న దానికి విరుద్ధంగా ఉండే దేనితోనూ నిమిత్తం లేకుండా, ఎఫ్ఐసిసిఎల్ తన విశేషాధికారం మేరకు ఏ సమయంలోనైనా లోన్‌ని లేదా దానిలో కొంత భాగాన్ని టెర్మినేషన్, రద్దు లేదా ఉపసంహరణ చేయవచ్చు, ఎలాంటి కారణం ఇవ్వవలసిన బాధ్యత మరియు ఉత్తరదాయిత్వం లేకుండానే ఇలా చేయవచ్చు, ఇలాంటప్పుడు డిఫాల్ట్ అయితే ఎఫ్ఐసిసిఎల్ కోల్పోయిన లాభంతో సహా, అసలు, దానిపై అయిన వడ్డీ, చెల్లించవలసిన ఇతర వ్యయాలు, చార్జీలు, ఖర్చులు ఎఫ్ఐసిసిఎల్‌కి బకాయిగా మారతాయి మరియు ఎఫ్ఐసిసిఎల్ డిమాండు చేసినప్పుడు వెంటనే ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించాలి.

## ఆర్టికల్ 19
## సమాచారం వెల్లడి

19.1 (1) రుణగ్రహీతలు డిఫాల్ట్ కావడం, బాధ్యతలు నిర్వర్తించడంలో విఫలంకావడం లాంటి వాటికి సంబంధించిన సమాచారం మరియు డేటాతో సహా, రుణగ్రహీతల, రుణం, రుణగ్రహీతల అకౌంట్ మరియు ఈ ఒప్పందానికి సంబంధించిన ఏదైనా సమాచారం మరియు డేటాను, ఎఫ్ఐసిసిఎల్ సముచితమని భావించిన విధంగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాకు (''ఆర్‌బిఐ''), క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ఇండియా) లిమిటెడ్‌కి, ఆర్‌బిఐ ఈ విషయంలో అధీకృతం ఇచ్చిన ఏదైనా ఏజెన్సీకి, ఎఫ్ఐసిసిఎల్ యొక్క ప్రొఫెషనల్ అడ్వయిజర్లకు మరియు కన్సల్టెంట్లకు, ఎఫ్ఐసిసిఎల్ యొక్క అనుబంధ కంపెనీలకు/సబ్సిడరీలకు మరియు తన సర్వీసు ప్రొవైడర్లకు, తృతీయ పక్షానికి లేదా ఈ ఒప్పందం/రుణం కింద నిర్దేశించిన ఇతరులకు, చట్ట ప్రకారం అవసరమైనట్లుగా లేదా ఏదైనా వర్తించే చట్టానికి అనుగుణంగా, కోర్టు ఉత్తర్వు మేరకు లేదా శాసనబద్ధ, రెగ్యులేటరి లేదా సూపర్‌వైజరీ అథారిటీకి వెల్లడించడానికి మరియు పంచుకోవడానికి రుణగ్రహీతలు అంగీకరించారు మరియు సమ్మతించారు.

(2) ఎఫ్ఐసిసిఎల్‌కి సమర్పించిన మరియు సమర్పించబడే డేటా నిజమని మరియు కరెక్టు అని మరియు ప్రత్యక్షంగా లేదా ఇతరత్రా తప్పుగా సమర్పించలేదని రుణగ్రహీతలు ప్రకటిస్తున్నారు. రుణగ్రహీతల పరంగా ఏదైనా ఖచ్చితంగా లేకపోతే లేదా తప్పుగా సమర్పిస్తే ఉపయుక్తమని భావించినట్లుగా చర్యలు తీసుకోవడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది. ఎఫ్ఐసిసిఎల్‌కి ఎప్పటికప్పుడు కావలసిన ఆర్థిక సమాచారాన్ని ఎఫ్ఐసిసిఎల్‌కి రుణగ్రహీతలు ఇవ్వాలి.

(3) రుణగ్రహీతలు:

(ఎ) ఆర్‌బిఐ లేదా క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ఇండియా) లిమిటెడ్ మరియు ఏదైనా ఇతర చట్టబద్ధ, రెగ్యులేటరి లేదా సూపర్‌వైజర్ అథారిటీ లేదా అధీకృతం ఇవ్వబడిన ఏజెన్సీ ఎఫ్ఐసిసిఎల్ వెల్లడించిన ˇ ఎదరు సమాచారాన్ని మరియు డేటాను ఏవైనా నిర్దిష్ట పరిస్థితుల్లో అవి ఉపయుక్తమని భావించిన రీతిలో ఉపయోగించవచ్చని, ప్రక్రియ చేయవచ్చునని, ప్రసారం చేయవచ్చని అంగీకరిస్తున్నారు; మరియు

(బి) ఈ విషయంలో ఎఫ్ఐసిసిఎల్‌ని బాధ్యురాలిని చేయకూడదు లేదా అది బాధ్యురాలు కాదు;

(సి) ఒప్పందం కింద రుణగ్రహీతలు ఏదైనా డిఫాల్ట్‌కి పాల్పడితే, ఎఫ్ఐసిసిఎల్‌కి ఇప్పుడున్న ఏదైనా హక్కుకు తోడు, రుణగ్రహీతల పేరు మరియు వాళ్ళు డిఫాల్ట్ అయిన విషయం పైన తెలియజేసిన విధంగా ఆర్‌బిఐకి లేదా ఏదైనా ఇతర కాంపిటెంట్ అథారిటీకి, లేదా కోర్టుకు వెల్లడించడానికి కూడా ఎఫ్ఐసిసిఎల్‌కి అధీకృతం ఇస్తున్నారు.

## ఆర్టికల్ 20
## సెక్యూరిటిని కొనసాగించుట

రుణం కోసం ఈ ఒప్పందం ఇక్కడ కల్పించిన లేదా తరువాత కల్పించే ఏదైనా సెక్యూరిటి, రుణగ్రహీతల అకౌంట్‌లో ప్రస్తుతం ఉన్న క్రెడిట్ బ్యాలెన్స్ లేదా ఏవైనా పాక్షిక చెల్లింపులు లేదా అకౌంట్‌ల హెచ్చుతగ్గులతో నిమిత్తం లేకుండా, రుణానికి సంబంధించి రుణగ్రహీతల యొక్క బాధ్యతలన్నిటికీ సెక్యూరిటి కొనసాగింపుగా పనిచేస్తుందని రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు.

## ఆర్టికల్ 21
## సంకీర్ణ విషయాలు

**21.1 నోటీసు:**

ఈ ఒప్పందం కింద ప్రతి ఒక్క నోటీసు, అభ్యర్థన, డిమాండు లేదా ఇతర కమ్యూనికేషన్ తప్పకుండా:

(a) రాతపూర్వకంగా ఉండాలి, స్వయంగా, కొరియర్ ద్వారా లేదా రిజిస్టర్ పోస్ట్, ఎక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా డెలివర్ చేయాలి;

(b) స్వయంగా అందించినప్పుడు, రిసిపియంట్‌కి వ్యాపారం రోజున పని వేళల్లో ఇలా డెలివర్ చేస్తే, మరియు పోస్టులో వేసిన 3 రోజుల తరువాత రిజిస్టర్డు ఎక్నాలెడ్జ్‌మెంట్ డ్యూతో అందేటట్లుగా ఇస్తే; మరియు

(c) రుణ సారాంశ షెడ్యూలులో పేర్కొన్న రుణగ్రహీతలకు వాళ్ళ కార్యాలయం/నివాస చిరునామాకు మరియు ఎఫ్ఐసిసిఎల్‌కి రుణ సారాంశ షెడ్యూలులో తెలియజేయబడిన దాని కార్యాలయానికి, లేదా ఏదో ఒక పక్షం ఎదుటి పక్షానికి రాతపూర్వకంగా ఇచ్చిన చిరునామాకు పంపాలి. రుణగ్రహీతల యొక్క చిరునామాలో ఏదైనా మార్పు ఉంటే మార్పు జరిగిన వారం రోజుల లోపు వాళ్ళు రాతపూర్వకంగా ఎఫ్ఐసిసిఎల్‌కి తెలియజేయాలి.

**21.2 లాభాలు:**

ఈ ఒప్పందంలోని షరతులు మరియు నిబంధనలకు కట్టుబడివుండాలి, ఇక్కడ ఇవ్వబడిన ప్రయోజనాలకు రుణగ్రహీతలకు మరియు అనుమతించిన నియుక్తులకు మరియు ఎఫ్ఐసిసిఎల్ వారసులకు మరియు నియుక్తులకు బీమా చేయించాలి.

రుణగ్రహీత (వ్యక్తి లేదా భాగస్వామ్య సంస్థ) లేదా ఎవరైనా రుణగ్రహీతలు (ఒకరి కంటే ఎక్కువ వ్యక్తులు) చనిపోతే, చనిపోయిన రుణగ్రహీత యొక్క ఎవరైనా చట్టబద్ధ ప్రతినిధి (1) వర్తించే చట్టాల ప్రకారం స్థిరాస్తి యాజమాన్యాన్ని తన పేరుతో పొందేంత వరకు (2) ఎఫ్ఐసిసిఎల్ వద్ద నగదులోకి మారకుండా ఉన్న రుణగ్రహీతల యొక్క చెక్కుల స్థానంలో పోస్టు డేటెడ్ రీపేమెంట్ చెక్కులను చట్టబద్ధ ప్రతినిధి ద్వారా ఇచ్చేంత వరకు (3) ఎఫ్ఐసిసిఎల్‌కి అవసరమైనట్లుగా ఇలాంటి డాక్యుమెంట్లపై సంతకం చేసి అమలు చేసేంత వరకు, ఇలాంటి ప్రతినిధికి ఈ ఒప్పందం కింద బెనిఫిట్‌ని తీసుకునేందుకు హక్కు ఉండదు. అయితే ఈ క్లాజులో పేర్కొన్న అవసరాలను మరియు ఉత్తరదాయిత్వాలను చేయడానికి మరియు అనువర్తించడానికి సుముఖంగా ఉన్నప్పటికీ రుణగ్రహీతల యొక్క చట్టబద్ధ ప్రతినిధికి ఈ ఒప్పందం బెనిఫిట్‌ని అందించేందుకు ఎఫ్ఐసిసిఎల్‌కి విశేషాధికారం ఉంది.

**21.3 మాఫీ:**

ఈ ఒప్పందం కింద రుణగ్రహీతలు ఉల్లంఘనకు లేదా డిఫాల్ట్‌కి పాల్పడిన మీదట ఎఫ్ఐసిసిఎల్‌కి ప్రాప్తించిన హక్కు, అధికారం లేదా పరిష్కారం వినియోగించుకోపోతే లేదా వినియోగించడంలో జాప్యం జరిగితే, అది ఎఫ్ఐసిసిఎల్‌కి గల హక్కు, అధికారం లేదా పరిష్కారాన్ని కుంటుపడనివ్వదు లేదా ఇలాంటి ఉల్లంఘన లేదా డిఫాల్ట్‌ని లేదా ఆ తరువాత జరిగే ఏదైనా ఇలాంటి ఉల్లంఘన లేదా డిఫాల్ట్‌ని మాఫీచేసినట్లుగా పరిగణించకూడదు లేదా ఏదైనా సింగిల్ ఉల్లంఘన లేదా డిఫాల్ట్ మాఫీని ఏదైనా ఇతర ఉల్లంఘన లేదా డిఫాల్ట్‌గా భావించకూడదు. ఈ ఒప్పందం కింద లేదా ఈ ఒప్పందంలోని ఏవైనా నిబంధనలు లేదా షరతు కింద ఏదైనా ఉల్లంఘన లేదా డిఫాల్ట్‌కి సంబంధించి ఎఫ్ఐసిసిఎల్ చేసిన ఏదైనా మాఫీ, ఇచ్చిన అనుమతి, సమ్మతి లేదా ఆమోదం తప్పకుండా రాతపూర్వకంగా ఉంటుంది మరియు ఇలాంటి రాతపూర్వకంలో స్పష్టంగా పేర్కొన్న మేరకే ఉంటుంది.

**21.4** ఈ ఒప్పందం కింద కానీ లేదా చట్టం ద్వారా గానీ లేదా ఇతరత్రా గానీ ఎఫ్ఐసిసిఎల్‌కి గల పరిష్కారాలన్నీ సంచితంగా ఉండాలి మరియు ఆల్టర్నేట్‌గా ఉండకూడదు.

**21.5 సవరణ:**

రాతపూర్వకంగా తెలియజేసి ఉభయ పక్షాలు సంతకం చేస్తే తప్ప అప్పటి వరకు దీని నిబంధన లేదా ప్రావిజన్‌లోని సవరణ ఏదీ అమలుకాదు.

**21.6 పాక్షికంగా చెల్లకపోవడం:**

ఏ సమయంలోనైనా ఈ ఒప్పందంలోని ఏదైనా నిబంధన అక్రమమైతే, చెల్లకపోతే లేదా ఏదైనా అంశాలన్ని అమలుచేయలేకపోతే ఈ ఒప్పందంలోని చట్టబద్ధత, చెల్లుబాటు లేదా అమలులోని మిగతా నిబంధనలు ఏ విధంగానూ ప్రభావితం కావు లేదా కుంటుపడవు మరియు అక్రమమైనవి, చెల్లుబాటుకానివి లేదా అమలుచేయదగినవి కాదని భావించిన భాగాలకు ప్రత్యామ్నాయాలను, చట్టబద్ధ ఏర్పాట్లను ఈ ఒప్పందంలోని అసలు ఇంటెంట్‌ని అమలుచేసేందుకు ఏర్పాటుచేస్తామని ఆయా పక్షాలు అంగీకరిస్తున్నాయి.

**21.7 ఓవర్‌రైడింగ్ ప్రభావం:**

ఈ ఒప్పందం మరియు దీనికి జతచేసిన లేదా దీనిలో ప్రస్తావించిన ఏవైనా ఇతర డాక్యుమెంట్లు అన్నీ ఇక్కడ ఇవ్వబడిన నియమ నిబంధనలన్నిటినీ ఏకీకరిస్తున్నాయి, మరియు ప్రస్తావించిన విషయానికి సంబంధించిన అన్ని మౌఖిక సంప్రదింపులను మరియు పూర్వ రైటింగ్‌లను రద్దుచేస్తున్నాయి, ఈ ఒప్పందానికి ముందు జారీచేసిన మంజూరు లేఖలోని నిబంధనలు మినహా, మరియు ఈ ఒప్పందంలోని నిబంధనలతో సంఘర్షణ లేకుండా ఉంటాయి. ఈ ఒప్పందంలో మరియు దీనికి జతచేసిన లేదా ఇక్కడ ప్రస్తావించిన ఏదైనా ఒప్పందం లేదా డాక్యుమెంట్లలోని నియమ నిబంధనల విషయంలో సంఘర్షణ కలిగితే, ఈ ఒప్పందంలోని నియమ నిబంధనలు అమలులో ఉంటాయి.

**21.8 వ్యయాలు:**

ఈ ఒప్పందంలోని టైటిల్ మరియు తయారీ, ముసాయిదా మరియు ఖరారు పరిశోధనకు సంబంధించి ఎఫ్ఐసిసిఎల్ యొక్క అన్ని వ్యయాలు (స్టాంపుడ్యూటీ మరియు దానిపై విధించే జరిమానాలతో సహా), చార్జీలు మరియు ఖర్చులను, ఎఫ్ఐసిసిఎల్ యొక్క న్యాయ సలహాదారుల మరియు అవలంబించిన ఏదైనా లీగల్ సోర్స్ యొక్క వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో సహా, డిఫాల్ట్ సంఘటనలు కలిగిన ఫలితంగా అయినట్లుగా లేదా సస్టెయిన్ అయినట్లుగా ఎఫ్ఐసిసిఎల్ సర్టిఫై చేసిన అన్ని వ్యయాలు, చార్జీలు లేదా ఖర్చులు మరియు అన్ని ఇతర డాక్యుమెంట్లుకు సంబంధించిన వ్యయాలన్నిటినీ రుణగ్రహీతలు భరించాలి, చెల్లించాలి మరియు ఎఫ్ఐసిసిఎల్‌కి రీయింబర్స్ చేయాలి. ఎఫ్ఐసిసిఎల్ డిమాండు చేసిన తేదీ నుంచి ముప్పై (30) రోజుల లోపు ఇలాంటి మొత్తాలన్నిటినీ రుణగ్రహీతలు ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించాలి మరియు రుణ ఖాతాకు డెబిట్ చేయబడుతుంది మరియు చెల్లింపు తేదీ నుంచి రీయింబర్స్‌మెంట్ వరకు రుణానికి వడ్డీ రేటు విధించబడుతుంది.

**21.9 అన్‌బ్యాంక్‌డ్ చెక్కులను తిరిగివ్వుట:**

ఎఫ్ఐసిసిఎల్ వద్ద ఉన్న రుణగ్రహీతల యొక్క అన్‌బ్యాంక్‌డ్/వాడని చెక్కులను తిరిగివ్వవలసిందిగా అభ్యర్థించడం, రుణం పరిపక్వత లేదా ప్రీపేమెంట్ రూపంలో రుణాన్ని మూసివేసిన తరువాత, రుణగ్రహీత రాతపూర్వకంగా చేయాలి. రుణం మూసివేత/ప్రీపేమెంట్ తేదీ నుంచి తొంభై (90) రోజుల లోపు ఈ పని చేయాలి. అన్‌బ్యాంక్‌డ్/వాడని చెక్కులను తిరిగివ్వవలసిందిగా కోరుతూ నిర్ణీత కాల వ్యవధి లోపు ఎఫ్ఐసిసిఎల్‌కి అభ్యర్థన రాకపోతే, రుణగ్రహీతలకు ఇకపై నోటీసు ఇవ్వకుండానే ఎఫ్ఐసిసిఎల్ వాటిని రద్దుచేయవచ్చు మరియు ధ్వంసం చేయవచ్చు.

**21.10 చట్టం:**

ఈ ఒప్పందం భారతదేశ చట్టానికి అనుగుణంగా ఉంటుంది మరియు దాని ప్రకారంగా పరిగణించబడుతుంది.

**21.11 మధ్యవర్తిత్వం/అధికారపరిధి:**

ఈ ఒప్పందానికి సంబంధించిన వివాదాలు, విభేదాలు మరియు/లేదా క్లెయిమ్‌లను ఆర్బిట్రేషన్ మరియు కన్సిలియేషన్ యాక్ట్, 1996 నిబంధనలు లేదా దానికి చేసిన శాసనబద్ధ సవరణల నిబంధనలకు అనుగుణంగా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించబడతాయి మరియు ఎఫ్ఐసిసిఎల్ నియమించిన/నామినేట్ చేసిన ఏకైక ఆర్బిట్రేటర్ ఆర్బిట్రేషన్‌కి పంపాలి. ఆర్బిట్రేటర్‌గా పనిచేసేందుకు నియమించబడిన వ్యక్తులు తిరస్కరిస్తే, నిర్లక్ష్యంచేస్తే , అశక్తుడైతే, సమర్థత లేకపోతే లేదా మరణిస్తే, ఆర్బిట్రేటర్‌గా వ్యవహరించేందుకు మరొక వ్యక్తిని ఎఫ్ఐసిసిఎల్ నియమించవచ్చు. ఆర్బిట్రేటర్ యొక్క మధ్యంతర తీర్పుతో సహా తీర్పు అంతిమం మరియు సంబంధిత పక్షాలన్నీ దీనికి కట్టుబడివుండాలి. ఆర్బిట్రేషన్ ప్రొసీడింగ్స్‌ని నిర్వహించేందుకు తాను పాటించవలసిన ప్రక్రియను ఆర్బిట్రేటర్ ఎప్పటికప్పుడు పొందుపరచవచ్చు మరియు అతను సముచితమని పరిగణించిన విధానంలో ఆర్బిట్రేషన్ ప్రొసీడింగ్స్‌ని నిర్వహిస్తారు. రుణ సారాంశ షెడ్యూలులో పేర్కొన్న స్థలంలో ఆర్బిట్రేషన్ ప్రొసీడింగ్స్ నిర్వహిస్తారు. ఇక్కడ ఉన్న ఆర్బిట్రేషన్ క్లాజుకు లోబడి,

రుణ సారాంశ షెడ్యూలులో పేర్కొన్న కోర్టులకు ఈ ఒప్పందం నుంచి ఉత్పన్నమయ్యే ఏదైనా విషయం లేదా చట్టబద్ధ ప్రొసీడింగ్స్‌పై ప్రత్యేక అధికార పరిధి ఉంటుంది. అయితే కోర్టులో లేదా ట్రైబ్యునల్‌లో ప్రొసీడింగ్స్ దాఖలు చేయడానికి రుణదాతకుగల హక్కులను ఇది పరిమితం చేయదు.

**21.12 ఒప్పందంలో భాగమయ్యేందుకు షెడ్యూల్స్:**

ఇప్పుడు లేదా ఆ తరువాత ఒప్పందానికి అనుగుణంగా రుణ సారాంశ షెడ్యూల్స్, మరియు ఇప్పుడు ఇక్కడ దీనికి జతచేసిన షెడ్యూల్స్ ఈ ఒప్పందంలో భాగంగా భావించాలి, వీటికి సంబంధించిన నిబంధనలను పొడిగింపులో ఇచ్చినప్పటికీ.

**21.13 మార్జినల్ నోట్స్ మరియు హెడ్ నోట్స్:**

ఇక్కడ ఇచ్చిన మార్జినల్ నోట్స్ మరియు హెడ్ నోట్స్ సౌలభ్యం మరియు రిఫరెన్స్ కోసం మాత్రమే ఇవ్వబడ్డాయి.

**21.14 అంగీకారం:**

నా సమక్షంలో నింపబడిన ఒప్పందం మొత్తాన్ని నేను/మేము చదివాము. దీనికి జతచేసిన షెడ్యూళ్ళలో పొందుపరిచిన వివరాలతో సహా షరతులన్నిటికీ కట్టుబడివుంటామని నేను/మేము అంగీకరిస్తున్నాము.
పై ఒప్పందం మరియు ఇతర డాక్యుమెంట్లు నాకు/మాకు అర్థమయ్యే భాషలో వివరించడం జరిగింది మరియు వివిధ క్లాజుల యొక్క పూర్తి అర్థాన్ని నేను/మేము అర్థంచేసుకున్నాము మరియు ఈ ఒప్పందంలోని విషయాలను నిర్ధారించుకొని అర్థంచేసుకున్న తరువాత నేను/మేము సంతకం చేశాము.

| రుణగ్రహీత | సహ- రుణగ్రహీత | ఎఫ్ఐసిసిఎల్ తరఫున<br>అధీకృత సంతకందారు |
|---|---|---|

ఎఫ్ఐసిసిఎల్ యొక్క అధీకృత అధికారి ఈ ఒప్పందంపై సంతకం చేసిన తేదీన ఈ ఒప్పందం ముగుస్తుందని మరియు చట్టబద్ధంగా కట్టుబడివుండాలని నేను/మేము అంగీకరిస్తున్నాము.

సాక్షుల సమక్షంలో ఆయా పక్షాలు ఈ ప్రజెంట్‌లను పైన మొదటిసారి తెలియజేసిన రోజు, నెల మరియు సంవత్సరం నాడు కుదుర్చుకున్నారు.

| రుణగ్రహీతల కోసం | | |
|---|---|---|
| సంతకందారు పేరు:<br>శ్రీ సూరజ్ గుప్తా<br>____________________<br>____________________<br>సంతకందారు పేరు:<br>…………………………………………………………………<br>………………………………………………………………… | ]<br>]<br>]<br>]<br>]<br>] | ……………………………….<br>(సంతకం) |
| సహ-రుణగ్రహీత పేరు<br>శ్రీమతి జాఫర్ సఫన్<br>____________________<br>____________________<br>____________________<br>సంతకందారు పేరు:<br>…………………………………………………………… | ]<br>]<br>]<br>]<br>]<br>] | ………………………………..<br>(సంతకం) |
| ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ తరఫున<br>………………………………………………<br>సంతకందారు పేరు: | ]<br>]<br>] | ………………………………..<br>(సంతకం) |

| రుణగ్రహీత | సహ- రుణగ్రహీత | ఎఫ్ఐసిసిఎల్ తరఫున<br>అధీకృత సంతకందారు |
|---|---|---|

రుణ ఒప్పందానికి రుణ సారాంశ షెడ్యూలు

రుణగ్రహీతలకు మరియు ఫుల్లెర్టాన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్‌కి (''ఎఫ్ఐసిసిఎల్'') మధ్య --------- తేదీన కుదిరిన రుణ ఒప్పందానికి షెడ్యూలును జతచేసినట్లుగా మరియు దానిలో అంతర్గత భాగంగా పరిగణించబడుతుంది మరియు రుణ ఒప్పందానికి సంబంధించి చదవాలి.

| వ.సంఖ్య | వివరాలు | | వివరాలు |
|---|---|---|---|
| | రుణం రిఫరెన్స్/అకౌంట్ నం. | | |
| 1. | రుణగ్రహీతల పేరు<br>రుణగ్రహీతల చిరునామా<br><br>స్టేటస్ | :<br><br><br>: | శ్రీ సూరజ్ గుప్తా<br>శ్రీమతి జాఫడ్స్ నఫన్<br>ముంబయి, ఇచిపాలయం, వెల్లకోవిల్, ఈరోడ్, తమిళనాడు-638151<br><br>వ్యక్తి/యాజమాన్య సంస్థ/ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ/పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ/భాగస్వామ్యం సంస్థ/ఎల్ఎల్‌పి/సొసైటీ/హెచ్‌యుఎఫ్/ట్రస్టు |
| 2. | రుణగ్రహీత పేరు<br>రుణగ్రహీత చిరునామా<br><br>స్టేటస్ | :<br><br>: | శ్రీమతి జాఫడ్స్ నఫన్<br><br>వ్యక్తి/యాజమాన్య సంస్థ/ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ/పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ/భాగస్వామ్యం సంస్థ/ఎల్ఎల్‌పి/సొసైటీ/హెచ్‌యుఎఫ్/ట్రస్టు |
| 3. | ఎఫ్ఐసిసిఎల్ బ్రాంచి కార్యాలయం | : | |
| 4. | రుణం ఉద్దేశం | : | ☐ విద్య/వివాహం/వైద్యం తదితర వాటికి వ్యక్తిగత రుణం<br>☐ నిర్వహణ మూలధనం కోసం వ్యాపార రుణం<br>☐ ఎక్విప్‌మెంట్/మెషినరీ తదితర వాటి కొనుగోలు<br>☐ ఇల్లు/దుకాణం/కార్యాలయం నిర్మాణం/ఇంప్రూమెంట్/ఎక్స్‌టెన్షన్<br>☐ ప్రస్తుతం ఉన్న అప్పును తిరిగిచెల్లించుట<br>☐ దుకాణం/కార్యాలయం/ఇల్లు/భూమి కొనుగోలు<br>☐ ఇతరవి |
| 5. | మంజూరు చేసిన రుణ మొత్తం | : | రూ. 1,00,000.00/-కి మించకుండా<br>(లక్ష రూపాయలు మాత్రమే) |
| 6. | ఎంచుకున్న వడ్డీ రేటు | :<br>: | ☐ ఫిక్స్‌డ్ వడ్డీ రేటు<br>☐ ఫ్లోటింగ్ వడ్డీ రేటు |
| 7. | వడ్డీ రేటు | | **ఫిక్స్‌డ్ వడ్డీ రేటు అయితే వర్తిస్తుంది:**<br><br>నెలవారి రెస్ట్‌తో ఏడాదికి మదింపుజేయబడిన -------%<br><br>**ఫ్లోటింగ్ వడ్డీ రేటు అయితే వర్తిస్తుంది:**<br><br>రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేటు (----%) ప్లస్/మైనస్ స్ప్రెడ్ (------%) నెలవారి రెస్ట్‌లతో మదింపుజేయబడుతుంది. ప్రస్తుతం ఏడాదికి వర్తించే వడ్డీ రేటు 21.00 శాతం. వడ్డీ రేటు సవరణ చక్రం: 3 నెలలు. (ఒప్పందంలోని నిబంధనలకు అనుగుణంగా మార్పుకు వడ్డీ రేటు లోబడి ఉంటుంది) |
| 8. | రుణం వ్యవధి | : | 24 |
| 9. | రీపేమెంట్ షెడ్యూలు | | |
| | చెల్లించవలసిన వాయిదాల సంఖ్య: | | 24 |
| | పునర్‌చెల్లింపు తరచుదనం | | |
| | వాయిదా మొత్తం (''ఇఎంఐ'') | | నెలవారి రూ. 3,120.00/- |
| | మొదటి వాయిదా ప్రారంభ తేదీ: | | |
| | చివరి వాయిదా గడువు తేదీ: | | |

| | | | |
|---|---|---|---|
| | ప్రతి వాయిదా గడువు తేదీ | | |
| 10 | ప్రీ ఈక్వేటెడ్ నెలవారి వాయిదా వడ్డీ (పిఇఎంఐఐ) | : | |
| | పిఇఎంఐఐ సంఖ్య | : | |
| | ప్రతి పిఇఎంఐఐ మొత్తం | : | |
| 11 | అడ్వాన్స్ వాయిదా విశదీకరణ | : | |
| | అడ్వాన్స్ వాయిదాల సంఖ్య | | |
| | అడ్వాన్స్ వాయిదాల మొత్తాలు | | |
| | అడ్వాన్స్ వాయిదాల సర్దుబాటు | | వాయిదా సంఖ్య / గడువు తేదీ / సర్దుబాటు చేసిన మొత్తం |
| | పునర్చెల్లింపు పద్ధతి | | పిడిసి/ఇసిఎస్/ఎస్/ఇసిఎస్ మరియు పిడిసి/ఇతరవి |
| 13. | ప్రారంభించే ఫీజు | : | రూ.---------కి మించని మొత్తం |
| 14. | డాక్యుమెంటు ఫీజు/చార్జీలు | : | రూ.---------కి మించని మొత్తం |
| 15. | రుణ ప్రాసెసింగ్ ఫీజు/చార్జీలు | : | మంజూరు చేసిన రుణ మొత్తంలో మూడు (3) వాతానికి మించని మొత్తం |
| 16. | వడ్డీ మారకం రేటు ఫీజు | : | మంజూరు చేసిన రుణ మొత్తంలో ఒక (1) వాతానికి మించని మొత్తం |
| 17. | రుణం రద్దు చార్జీలు | : | రుణం వితరణ చేసిన తరువాత, కానీ రుణ వితరణ చెక్కు ఎన్క్యాష్మెంట్కి ముందు, రుణగ్రహీత అభ్యర్థన మేరకు లోన్ రద్దయితే రుణ పత్రాలపై రూ. 1500/-కి మించని మొత్తం ప్లస్ స్టాంపు డ్యూటీ చెల్లించాలి. రుణ మొత్తాన్ని నగదులోకి మార్చుకున్న తరువాత రుణం రద్దు చేయవలసిందిగా కోరితే, ఇక్కడ తెలియజేసిన విధంగా ప్రీపేమెంట్ షరతులు వర్తిస్తాయి. |
| 18. | వడ్డీ చెల్లింపులో జాప్యం | : | వర్తించే వడ్డీ రేటుకు మించి నాలుగు (4) వాతానికి మించని మొత్తం |
| 19. | ప్రీపేమెంట్ చార్జీలు | : | రుణాన్ని వడ్డీతో పాటు లేదా ఏదైనా భాగంతో పాక్షిక ప్రీ-పేమెంట్ చేస్తే ప్రీపేమెంట్ చార్జీలు చెల్లించవలసిన పని లేదు.<br>2) ఒక ఆర్థిక సంవత్సరంలో అవుట్స్టాండింగ్ రుణ మొత్తాల్లో గరిష్ఠంగా 25% వరకు<br>3) మొదటి ఆరు (6) ఇఎంఐలు చెల్లించిన తరువాత, కానీ మొదటి పన్నెండు (12) ఇఎంఐలు చెల్లించడానికి ముందు పాక్షిక ప్రీ-పేమెంట్ చెల్లిస్తే, ప్రీపేమెంట్ తేదీ నాటికి చెల్లించవలసివున్న అసలు రుణంలో 4% ప్రీపేమెంట్ చార్జీలు.<br>4) పాక్షిక ప్రీ-పేమెంట్ ఏదైనా అవుట్స్టాండింగ్ రుణ మొత్తంలో లేదా ఇరవై అయిదు (25) శాతం లేదా రుణం సంపూర్ణంగా చెల్లిస్తే, ఈ కింది విధంగా జరిమానా చార్జీలు ఉంటాయి:<br>★ మొదటి పన్నెండు (12) ఇఎంఐలు చెల్లించిన తరువాత మరియు మొదటి ఇరవై నాలుగు (24) ఇఎంఐలు చెల్లించేంత వరకు: ప్రీపేమెంట్ తేదీ నాటికి ఉన్న చెల్లించవలసివున్న అసలు రుణ మొత్తంలో 4%<br>★ మొదటి ఇరవైన నాలుగు (24) ఇఎంఐలు చెల్లించిన తరువాత మరియు మొదటి అరవై నాలుగు (60) ఇఎంఐలు చెల్లించేంత వరకు: ప్రీపేమెంట్ తేదీ నాటికి ఉన్న చెల్లించవలసివున్న అసలు రుణ మొత్తంలో 3%<br>★ మొదటి అరవై (60) ఇఎంఐలు చెల్లించిన తరువాత మరియు మొదటి ఎనభై నాలుగు (84) ఇఎంఐలు చెల్లించేంత వరకు: ప్రీపేమెంట్ తేదీ నాటికి ఉన్న చెల్లించవలసివున్న అసలు రుణ మొత్తంలో 2%<br>★ మొదటి ఎనభై నాలుగు (84) ఇఎంఐలు చెల్లించిన తరువాత లేదా ఎప్పటికప్పుడు ఎఫ్ఐసిసిఎల్ తెలియజేసినట్లుగాఇలాంటి ఇతర మొత్తంపై చార్జీలు లేవు. |
| 20 | పన్నులు మరియు సుంకాలు | : | పైన లేదా రుణ ఒప్పందంలో ఎక్కడైనా సూచించిన చార్జీలన్నీ పరిమిత సర్వీసు ట్యాక్స్ మరియు దానిపై సెస్లు లేకపోవడంతో సహా వీటికి వర్తించినట్లుగా చట్టబద్ధ సుంకాలు మినహా. |
| 21 | మధ్యవర్తిత్వం స్థలం | : | ముంబయి |
| 22 | కోర్టు అధికార పరిధి | : | రుణ ఒప్పందంలోని ఆర్బిట్రేషన్ క్లాజుకు లోబడి, ----------లోని కాంపిటెంట్ కోర్టుకు ఈ ఒప్పందానికి సంబంధించి లేదా దీని నుంచి ఉత్పన్నమయ్యే ఏదైనా విషయం లేదా చట్టబద్ధ ప్రాసీడింగ్స్పై ప్రత్యేక అధికార పరిధి ఉంది. అయితే ఏదైనా ఇతర కోర్టు లేదా కాంపిటెంట్ జ్యూరిస్డిక్షన్ యొక్క ట్రైబ్యునల్లో ఫైల్చేయడానికి/ప్రాసీడింగ్స్ తీసుకునేందుకు లెండర్కి గల హక్కులను పరిమితం చేయదు. |
| 23. | స్థిరాస్తి క్లుప్త విశదీకరణ | : | |

ఎఫ్ఐసిసిఎల్ తరపున

రుణగ్రహీత    సహ- రుణగ్రహీత    అధీకృత సంతకందారు

రుణగ్రహీతల కోసం

రుణగ్రహీత పేరు:

శ్రీ సూరజ్ గుప్తా

……………………………X

(సంతకం)

సంతకందారు పేరు::………………………………………………………………………….

రుణగ్రహీత పేరు

……………………………X

(సంతకం)

……………………………………………………………………………………

సంతకందారు పేరు:

ఫుల్లెర్టాన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

సంతకందారు పేరు:

……………………………X

……………………………………………………………………………………………..…

(సంతకం)

| రుణగ్రహీత | సహ- రుణగ్రహీత | ఎఫ్ఐసిసిఎల్ తరఫున<br>అధీకృత సంతకందారు |
|---|---|---|

డిమాండ్ ప్రామిసరీ నోట్

తేదీ: ____________
స్థలం: ____________

డిమాండు చేసినప్పుడు లేదా ఆర్డరు వేసినప్పుడు నేను/మేము శ్రీ సూరజ్ గుప్తా

శ్రీమతి జాఫద్ జఫన్

మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, పాత నం. 307, కొత్త నం. 165, పూలమల్లె హై రోడ్డు, మదురవోయల్, చెన్నై-600095, తమిళనాడు చిరునామాలో రిజిస్టర్డు కార్యాలయం గల ఫుల్లెర్టాన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్‌కి (''ఎఫ్ఐసిసిఎల్'') రూ. 50,000.00/- మొత్తాన్ని **(లక్ష రూపాయలు మాత్రమే)**
అందిన మొత్తానికి నెలవారి రెస్ట్‌లతో మదింపుజేసిన ఏడాదికి 21.00% వడ్డీ రేటుతో వడ్డీతో కలిపి చెల్లిస్తామని ఉమ్మడిగా మరియు అనేకులుగా బేషరదరుగా వాగ్దానం చేస్తున్నాము. చెల్లింపుకు మరియు నోటింగ్‌కి మరియు నోట్ ప్రొటెస్ట్‌కి సమర్పణను ఇందుమూలంగా బేషరతుగా మరియు తిరుగులేని విధంగా మాఫీ చేస్తున్నాము.

ఒకరికంటే ఎక్కువ మంది సంతకం చేసిన చోట ప్రతి సంతకందారునికి బాధ్యత ఉమ్మడిగా మరియు అనేక విధాలుగా ఉంటుంది.

ఋణగ్రహీత పేరు
శ్రీ సూరజ్ గుప్తా ____________

| ఇక్కడ రూ. 1/- రెవిన్యూ స్టాంపు అతికించాలి (★) ఋణగ్రహీత |
|---|

సహ-ఋణగ్రహీత పేరు శ్రీమతి జాఫద్ జఫన్ ____________

| ఇక్కడ రూ. 1/- రెవిన్యూ స్టాంపు అతికించాలి (★)<br><br>ఋణగ్రహీత |
|---|

(గమనిక: (★) సంతకం రెవిన్యూ స్టాంపును దాటి వెళ్ళకూడదు.

ఋణగ్రహీత

సహ- ఋణగ్రహీత

ఎఫ్ఐసిసిఎల్ తరపున
అధీకృత సంతకందారు

**నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా రుణ వితరణ కోసం దరఖాస్తు ఫారం**

[ ] తేదీ:

టు,

ఫుల్లెర్టాన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

విషయం: నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ స్కీమ్ ద్వారా ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా రుణ వితరణ

రిఫరెన్స్: రుణ దరఖాస్తు రిఫరెన్స్ నం.:

రుణ ఖాతా నంబరు:
డియర్ సార్,
నా/మా రుణ దరఖాస్తుకు సంబంధించి, మంజూరు చేసిన మొత్తం రూ. ---------/- ----------ని (ఈ కింది వివరాల ప్రకారం ప్రీ ఇఎంఐ వడ్డీ, డాక్యుమెంటేషన్ చార్జీలు మరియు ప్రాసెసింగ్ చార్జీలను మినహాయించిన తరువాత) నేరుగా రెమిట్ చేయడానికి నేను/మేము ఇందుమూలంగా బేషరతుగా ఫుల్లెర్టాన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్‌కి (''ఐఎఫ్‌సిసిఎల్'') నిర్దేశనం ఇస్తున్నాము.

లబ్ధిదారుని వివరాలు

| | | |
|---|---|---|
| | : | లబ్ధిదారుని బ్యాంకు పేరు |
| | : | లబ్ధిదారుని బ్యాంకు అకౌంట్ పేరు |
| | : | లబ్ధిదారుని బ్యాంకు అకౌంట్★ |
| లబ్ధిదారుని బ్యాంకు అకౌంట్ రకం | : | సేవింగ్ కరెంట్ నగదు క్రెడిట్ |
| | : | లబ్ధిదారుని బ్యాంకు పేయబుల్ లొకేషన్ |
| | : | లబ్ధిదారుని బ్యాంకు బ్రాంచి ఐఎఫ్ఎస్‌సి కోడ్ |
| | : | ఎంఐసిఆర్ కోడ్ |
| | : | రెమిట్ చేయవలసిన సొమ్ము |

నేను/మేము ప్రకటించునది ఏమనగా:

పైన ఇచ్చిన వివరాలు నాకు/మాకు తెలిసినంత వరకు నిజం, కరెక్టు మరియు సంపూర్ణం. చెల్లింపు ఇన్‌స్ట్రక్షన్‌లో ఇచ్చిన వివరాల ఖచ్చితత్వానికి నేను/మేము బాధ్యులమవుతాము.
ఐఎఫ్‌సిసిఎల్ కనుక మంచి విశ్వాసంతో మరియు ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ కోసం నిర్దేశనల అనువర్తన కోసం పేమెంట్ నిర్దేశనాన్ని ఐఎఫ్‌సిసిఎల్ అమలుచేస్తే ఇలాంటి పేమెంట్ నిర్దేశనానికి నేను/మేము కట్టుబడివుంటాము.
పైన తెలియజేసిన సదరు లబ్ధిదారుని పేరుతో రుణ వితరణను జారీచేస్తే దాన్ని నాకు/మాకు మంజూరు చేసిన రుణంగా మరియు నేను/మేము దాన్ని వినియోగించుకున్నట్లుగా పరిగణించబడుతుంది. రుణ వితరణను పైన పేరు ఇవ్వబడిన లబ్ధిదారుని పేయీ పేరుతో చేస్తే రుణ సదుపాయానికి సంబంధించి నా/మా బాధ్యతను అది ప్రభావితం చేయదు.
అసంపూర్ణ సమాచారం, ట్రాన్స్‌మిషన్, డెలివరిలో జాప్యం లేదా ఎలక్ట్రానిక్ మెసేజ్ డెలివర్ కాకపోవడం లేదా డెలివరి లేదా ట్రాన్స్‌మిషన్‌లో ఏదైనా తప్పు లేదా దోషం కలిగితే లేదా నియంత్రణలో లేని ఏదైనా చర్య సంగటన జరగడం వల్ల కలిగే ఏదైనా నష్టం లేదా డేమేజ్‌కి ఐఎఫ్‌సిసిఎల్ బాధ్యురాలు కాదు.
పై వాటితో నిమిత్తం లేకుండా, ఫండ్స్ ట్రాన్స్‌ఫర్‌లో ఏదైనా జాప్యం జరిగితే లేదా ఫుల్లెర్టాన్ ఇండియా పరంగా జరిగిన ఏదైనా నిర్లక్ష్యం వల్ల చెల్లింపు నిర్దేశన అనుసారం ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ అమలులో ఏదైనా దోషం కారణంగా ఏదైనా నష్టం కలిగితే, ఫుల్లెర్టాన్ ఇండియా బాధ్యత చెల్లింపులో జరిగిన కాలానికి బ్యాంకు రేటు చొప్పున వడ్డీ చెల్లింపు మేరకు పరిమితమవుతుంది.
నేను/మేము ఈ దరఖాస్తు ఫారంలో ఇచ్చిన తప్పు సమాచారం వల్ల క్రెడిట్ కాకపోతే ఏదా రెమిటెన్స్ మొత్తాన్ని తప్పుడు లబ్ధిదారునికి క్రెడిట్ అయితే ఫుల్లెర్టాన్ ఇండియాను బాధ్యురాలినిగా చేయకూడదు.
లబ్ధిదారుని బ్యాంకు ఇన్‌వర్డ్ రెమిటెన్స్‌పై చార్జీలు విధించవచ్చు మరియు దీన్ని రెమిట్ చేసిన మొత్తం నుంచి మినహాయించవచ్చు.

నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ('ఎన్ఇఎఫ్‌టి') నిర్దేశనలన్నీ తిరుగులేనివని మరియు ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేసిన రెమిటెన్స్‌లకు సంబంధించి స్టాప్ పేమెంట్ నిర్దేశనం ఇచ్చే సదుపాయం లేదని నాకు అర్థమైంది.

మీకు ధన్యవాదాలు
మీ విశ్వాసపాత్రుడు

| **రుణగ్రహీత లేదా సహరుణగ్రహీతల పేరు** | | **సంతకం** |
|---|---|---|
| పేరు: శ్రీ సూరజ్ గుప్తా | | ................................... (సంతకం) |
| పేరు:శ్రీమతి జాఫడ్ జఫన్ | | ................................... (సంతకం) |

ఎఫ్ఐసిసిఎల్ తరపున

రుణగ్రహీత | సహ- రుణగ్రహీత | అధీకృత సంతకందారు

**రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/గ్యారంటారు నిరక్షరాస్యుడైతే లేదా అంధుడైతే లేదా రుణ పత్రాలను మాతృ భాషలో అమలుచేస్తే డిక్లరేషన్**

తేదీ

ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

8141

8141- రూరల్-తమిళనాడు-తిర్-వెల్లకోయిల్

డియర్ సార్,

రూ. 1,00,000/- ఎం416 రుణం మంజూరు చేయబడింది (1) శ్రీ సూరజ్ గుప్తా-------------కి మరియు (2) శ్రీమతి జాఫద్ జఫన్‌కి

ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (''ఎఫ్ఐసిసిఎల్'')

సదరు మంజూరు లేఖ/రుణ ఒప్పందంలోని నియమ నిబంధనల ప్రకారం ఎఫ్ఐసిసిఎల్ నాకు/మాకు రూ.1,00,000.00/- (లక్ష రూపాయలు మాత్రమే) వరకు ఎం416 రుణం/సదుపాయాన్ని రుణ ఒప్పందం --------- తేదీ ద్వారా మరియు రుణ మంజూరు లేఖ తేదీ----------ని నేను/మేము ప్రస్తావిస్తున్నాము.

నేను/మేము ★★నిరక్షరాస్యులమైనందున/ఆంగ్లంలో అక్షరాస్యులం కానందున/అంధులమైనందున, పైన తెలియజేసిన మంజూరు లేఖ తేదీ 1,00,000/- మరియు రుణ ఒప్పందం తేదీ-------------, ప్రామిసరి నోట్, లెటర్స్ ఆఫ్ గ్యారంటీ, సెక్యూరిటి డాక్యుమెంట్లు, డిక్లరేషన్‌లు మరియు అండర్‌టేకింగ్‌లు, ఎఫ్ఐసిసిఎల్ నిర్దేశించిన ఇతర రుణ పత్రాలన్నిటిలోని నియమ నిబంధనలన్నీ, మరియు ఈ లేఖలోని డిక్లరేషన్‌లు మరియు ధృవీకరణలు కూడా నాకు/మాకు ★★★ ------------చదివి వినిపించారని మరియు వివరించారని, వారు ఈ అండర్‌టేకింగ్‌పై ప్రతిసంతకం చేశారని, దీనిలో పేర్కొన్న నియమ నిబంధనలన్నిటినీ సంపూర్ణంగా అర్థంచేసుకున్న తరువాత పై డాక్యుమెంట్లను నేను/మేము అమలుచేశామని నేను/మేము ఇందుమూలంగా ప్రకటిస్తున్నాము మరియు ధృవీకరిస్తున్నాము.

సదరు రుణం రూ. 1,00,000.00 (లక్ష రూపాయలు మాత్రమే) యొక్క మంజూరు నియమ నిబంధనలు మరియు రుణ పత్రాలు, సెక్యూరిటి డాక్యుమెంట్లు మరియు ఎఫ్ఐసిసిఎల్ నిర్దేశించిన ఇతర డాక్యుమెంట్‌లన్నిటికీ సదరు రుణం కింద అప్పులన్నిటినీ తీర్చేంత వరకు నేను/మేము కట్టుబడివుంటామని కూడా నేను/మేము ఇందుమూలంగా ప్రకటిస్తున్నాము మరియు ధృవీకరిస్తున్నాము.

★★వర్తించని మాటలు తీసేయండి
★★★ ఎఫ్ఐసిసిఎల్ ఉద్యోగి

రుణగ్రహీత/సహరుణగ్రహీత/గ్యారంటారు యొక్క పేరు మరియు సంతకం లేదా ఎడమ/కుడి బొటనవేలి ముద్ర

పేరు మరియు సంతకం
(రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/గ్యారంటారుకు రుణ దరఖాస్తులన్నిటి నిబంధనలను వివరించిన ఫుల్లెర్టన్ ఉద్యోగి/చానల్ భాగస్వామి)